
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 63 | హైదరాబాద్ | గురువారం 21-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు: హరీశ్ రావు

# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..



## ( దయనీయంగా ప్రభుత్వ ఆసుపత్రుల ప్రస్తుత పరిస్థితి )

ఒకప్పుడు ప్రభుత్వ వైద్యశాలలు సలక్షణంగా సేవలు అందితుండేవి.. కాలానుగుణంగా కార్పొరేట్ కల్చర్ విస్తృతంగా వ్యాప్తి చెందడంతో.. సర్కారు వైద్యం అటకెక్కిపోయింది.. ప్రభుత్వాలు సైతం వైద్య వ్యవస్థపై శీతకన్ను వేసింది.. ఆసుపత్రులను పట్టించుకోవడం మానేసింది.. దీంతో నిర్వహణా లోపం ఏర్పడటంతో ప్రభుత్వ ఆసుపత్రులు నీరుగారిపోయాయి.. అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నా పేదలకు వైద్యం అందడం గగనమై పోతోంది.. ఇందుకు అనేక కారణాలున్నాయి.. కార్పొరేట్ వైద్య రంగం కాలరక్కిసిలా విజృంభిస్తోంది.. వైద్యాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చివేసింది.. రాజకీయ ప్రముఖులకు సంబంధించిన ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు రాజ్యమేలుతున్నాయి.. ప్రభుత్వాలు, వైద్య సంబంధిత అధికారులు సైతం ఈ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు దాసోహం అంటున్నారు.. కేవలం దోపిడి అనే మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగుతున్నాయి.. ఇది ఎంతమాత్రం వాంఛనీయం కాదు.. ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని వివరించే ప్రయత్నం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



11లో

- సర్కారు ఆసుపత్రికి వెళ్లాలంటేనే వణుకు..
- వసతుల లేమి..డాక్టర్ల నిర్లక్ష్యం..
- చేతికి దెబ్బ తగిలితే కన్నుకు ఆపరేషన్ చేసే పరిస్థితులు..
- క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నా వైద్యం సున్నా..
- లక్షల్లో వేతనాలు తీసుకుంటూ.. ప్రైవేట్ క్లినిక్ ల నిర్వహణ..

## నేటి భారతం

- ఒక యంత్రం చెడిపోవడానికి సంకేతంగా దానినుంచి వింత శబ్దాలు వస్తుంటాయి..
- అదే ఒక మనిషి పతనావస్థకు చేరుకున్నాడు అనడానికి..
- అతని నోటివెంట చండాలమైన మాటలు వస్తుంటాయి..
- ఎదుటివారిమీద నిందలు వేస్తుంటాడు...
- అనవసరంగా దూషణలకు దిగుతుంటాడు..
- చెడిపోయిన యంత్రాలను బాగుచేయవచ్చు..
- అదే చెడిపోయిన మనిషిని బాగు చెయ్యాలంటే చాలా కష్టం...
- అలాంటి వారికి కాలమే సమాధానం చెబుతుంది...
- దైవమే సరైన శిక్షను విధిస్తుంది..



11లో

# హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!

### : సీఎం రేవంత్‌రెడ్డి

- 1994 నుండి 2014 వరకు నాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని వ్యాఖ్య
- హైటెక్ సిటీని కట్టినప్పుడు అవహేళన చేశారని వ్యాఖ్య
- ఇప్పుడు మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని విమర్శ



11లో

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు

## అదిరిపోయే ఆరంభం..

గిన్నిస్ బుక్‌లోకెక్కిన ఆంధ్రప్రదేశ్



## లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

*ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!*

- లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- సరిహద్దులు దాటి, విదేశాల నుంచి ఆడే మనీ గేమ్‌లపై పూర్తి నిషేధానికి ప్రతిపాదన
- బిల్లు ప్రవేశపెట్టగానే తీవ్ర గందరగోళం సృష్టించిన ప్రతిపక్షాలు
- ప్రతిపక్షాల వైఖరిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి
- యువతను, ఆర్థిక వ్యవస్థను కాపాడటమే బిల్లు ముఖ్య ఉద్దేశం

11లో



ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తామంటే..

## స్పష్టం చేసిన కేటీఆర్


11లో



11లో

తెలంగాణలో ముగుస్తున్న వైన్ షాపుల లైసెన్సులు..

## ప్రభుత్వం కీలక నిర్ణయం



కాళేశ్వరం వద్ద

## ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి

- కాళేశ్వరం వద్ద 12.41 మీటర్లకు చేరుకున్న నీటిమట్టం
- కొంతమేర నీట మునిగిన పుష్కర్ ఘాట్ మెట్ల వద్ద జ్ఞానదీపాలు
- పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**హైదరాబాద్, 20 ఆగష్టు ( భారత శక్తి) :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. కాళేశ్వరం వద్ద నీటి మట్టం 12.41 మీటర్లకు చేరడంతో పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు చేసిన జ్ఞానదీపాలు కొంతమేరకు నీటిలో మునిగాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మెదక్ జిల్లాలోని పుణ్యక్షేత్రం

తరువాయి 12లో

భారత శక్తి

# మన బలం.. బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేకపోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు.భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు.'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది.చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందించవచ్చు.'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కృషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి.ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు.మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు.మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఆత్మ నిర్భర, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన భారత్ కోసం ఒక్కో ఇటుక పేరుస్తున్నట్లే. ప్రపంచ దేశాలతో పోటీ పడి భారత్ సూపర్ పవర్‌గా ఎదగాలంటే.. మనం ఈ పని చేయక తప్పదు.

# ఖజానాకు భారంగా తాయిలాలు

విజయవాడ, ఆగస్టు 20,

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా 70 వేల కోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శ గా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహన దారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవి తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

# శ్రీకాకుళం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన

శ్రీకాకుళం

దేశానికి ఎంతో గర్వకారణంగా శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన గాంధీ స్మృతి వనం నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం తొలిసారిగా నగరంలో ఉన్న గాంధీ మందిరాన్ని సందర్శించి.. అక్కడ చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకాకుళం గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్తల స్మృతి వనాన్ని ఒక అపురూపవనంగా వర్ణించారు.. ముందుగా బాపూజీకి పూలమాలవేసి రఘుపతి రాఘవ రాజారామ్ కీర్తన గాంధీ మందిరం బృందంతో పాటు ఆలపించారు. బాపూజీ స్ఫూర్తి విశ్వవ్యాప్తంగా ప్రజ్వరిల్లుతోందని, తనకు ఈ స్మృతి వనంలో అడుగుపెట్టినప్పుడు నుంచి తెలియని భావోద్వేగం దేశభక్తి రెట్టింపు అవుతోందని మాధవ్ అన్నారు. దేశంలోని ఎక్కడా లేని ఒక చారిత్రక నిర్మాణాన్ని చేపట్టి సమాజానికి అందించిన నిర్వాహకులు దాతలు ప్రజలను సమాజాన్ని కి శిరస్సు వంచి నమస్కరించారు. గాంధీ మందిరం తరఫున నిర్వాహకులు చిరు జ్ఞాపిక తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన దూరదర్శన్ తో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో ఉన్న సహజ వనరులు సక్రమంగా వినియోగించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.. సాగునీరు.. త్రాగునీరు సమస్య లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు.. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రంలో మాట్లాడి నిధులు తీసికొని వచ్చి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. అంతకన్నా ముందు చాయ్ పే చర్చా కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా గొప్పతనాన్ని.. చారిత్రిక నేపథ్యం వివరించారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు.. వివిధ వర్గాల ప్రతినిధులు.. బీజేపీ నేతలు పాల్గొన్నారు.. అనంతరం మల్లయోదుడు మరియు కలియుగ భీముడు కోడి రామ్మూర్తి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# టీడీపీ నేత జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

కాకినాడ


మన జీవితంలో జరిగే వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకుంటే ఎదుటివారి కళ్ళలో ఆనందం చూసిన వారమవుతామని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు.

బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కొ ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కటకంశెట్టి బాబీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట గ్రామానికి చెందిన కోలాటం కళాకారులకు కటకంశెట్టి బాబి నూతన వస్త్రాలను అందజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మందార చిట్టిబాబు ఆధ్వర్యంలో అచ్చంపేట జంక్షన్ లో గల రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి జీవితంలో జరిగే వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవాలని ద్వారా ఎదుటివారి కళ్ళల్లో ఆనందం చూసిన వారమవుతామని అన్నారు. తన పుట్టినరోజు ను ఇటువంటి సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కటకంశెట్టి బాబి అభిమానులు పాల్గొన్నారు.

# 10 వేల మంది ఆడపడుచులకు చీరలు.. పవన్ కానుక..

కాకినాడ, ఆగస్టు 20

శ్రావణమాసం చివరి శుక్రవారం పిఠాపురం పాదగయలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నారు.. పదివేల మంది ఆడపడుచులకు చీరలను, పసుపు, కుంకుమ పవన్ కళ్యాణ్ కానుకగా అందజేయనున్నారు..పిఠాపురం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. నియోజకవర్గం కోసం ఆయన చేసే పనులు చూసి అదృష్టం చేసుకున్నారురా బాబూ అంటున్నారు పక్కన నియోజకవర్గ ప్రజలు.. ఎందుకంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం అవకాశం కుదిరినప్పుడల్లా ఏదోలా తీర్చేసుకుంటున్నారని మరికొంత మంది చెప్పు కొస్తున్నారు.. ఇప్పుడు మళ్లీ పిఠాపురం నియోజకవర్గం వార్తల్లో నిలుస్తోంది..సాధారణంగా వరలక్ష్మి వ్రతాలు ఇళ్లల్లోనూ, లేదా ఏదైనా పుణ్యక్షేత్రాల్లోనూ జరుగుతుంటాయి.. ఇంకా అనుకుంటే సామూహిక వ్రతాలు నిర్వహిస్తుంటారు.. అయితే ఈసారి పిఠాపురం నియోజకవర్గంలో జరిగే వరలక్ష్మి వ్రతాలు చాలా ప్రత్యేకంగా జరుగుతాయంటున్నారు జనసేన నేతలు.. పిఠాపురంలో ఉన్న పాదగయ క్షేత్రంలో వేలాది మంది మహిళలతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్లు జనసేన ఎమ్మెల్సీ, మండలి విప్ పి.హరిప్రసాద్ పిఠాపురం వెల్లడించారు.. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని పదివేల మంది అడపడుచులకు కానుకగా చీరలు, పసుపు, కుంకుమ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించనున్నట్లు వెల్లడించారు.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చివరి శ్రావణ శుక్రవారం పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్టు శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ తెలిపారు. వరలక్ష్మి వ్రతాల సందర్భంగా ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పంపే పసుపు, కుంకుమ, చీరలు



కానుకగా అందించనున్నట్టు చెప్పారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శుక్రవారం నిర్వహించనున్న వరలక్షీ వ్రత ఏర్పాట్లపై ఆలయ అధికారులు, పోలీసు అధికారులు జనసేన నేతలతో చర్చించారు. వరలక్ష్మి వ్రత ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పిఠాపురం ఆడపడుచులంటే పవన్ కళ్యాణ్ కి ఎనలేని అభిమానమని శాసన మండలి విప్ హరిప్రసాద్ తెలిపారు. ఏటా జరిగే విధంగానే సంప్రదాయబద్ధంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించి ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీర కానుకగా అందించాలని నిర్ణయించామన్నారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మి వ్రతాలు ప్రారంభమవు తాయని, మొత్తం 5 బ్యాచులుగా వరలక్ష్మి వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఒక్కో బ్యాచ్ నకు, ఒక్కో అమ్మవారి పేరు అంబికా, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేసి, ఎక్కడా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఒక ఆర్డర్ ప్రకారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులకి దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.

# సిక్కోలులో భయపెడుతున్న కుక్కలు

శ్రీకాకుళం, ఆగస్టు 20

కిందటి నెల 14న జిల్లాలోని లావేరు మండలం మురపాక గ్రామంలో కుక్క కరవడంతో బొడ్డ అజయ్ అనే 24 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. అజయ్ మృతి చెందిన రోజుకి సరిగ్గా రెండు నెలల ముందు ఊరులో అతనికి కుక్క కరిచింది. అయితే కుక్క కాటును లైట్ తీసుకున్న యువకుడు యాంటి రాబీస్ వ్యాక్సిన్ చేయించుకోకుండా నిర్లక్ష్యం చేశాడు. దీంతో కిందటి నెల 14న ఇంటి వద్ద అజయ్ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు యువకుడిని వెంటనే శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు అజయ్. అయితే అజయ్ మృతి చెందిన 34 రోజులకు అనగా సోమవారం మధ్యాహ్నం బూర్జ మండలం తోటవాడకు చెందిన దనాన అప్పమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలు కుక్క కాటుకు మృతి చెందింది.కిందటి నెల 27న ఒకేరోజు తోటవాడకు చెందిన అప్పమ్మతో పాటు అదే మండలంకి చెందిన అయ్యవారిపేట, అన్నంపేట కొల్లివలస, కంట్లాం గ్రామాలలో 15మందిని, రెండు ఎద్దులను పిచ్చి కుక్క కరిచింది. ఒక్క ఉదుటున అప్పమ్మపైకి ఎగిరి కన్ను పక్క భాగం అంతటిని నోటితో పట్టి పీకేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని శ్రీకాకుళం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మళ్లీ అక్కడి నుంచి విశాఖపట్నంలోని హాస్పిటల్‌కు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయితే ఇటీవలే ఇంటిపట్టున ఉంటూ టైముకి మందులు వేసుకుంటుండగా ఆదివారం అడెన్‌గా ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది. దీంతో శ్రీకాకుళం ఉఉఊ కి తరలించారు కుటుంబసభ్యులు. దీంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అప్పమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది.కిందటి నెల అప్పమ్మను కరిచిన పిచ్చి కుక్కే.. రెండు ఎద్దులను కూడా కరిచింది. దీంతో కొద్ది రోజులకి ఆ ఎద్దులు కూడా చనిపోయాయి. అలా మాట్లాడిన మరుసటి రోజే అప్పమ్మ మృతి చెందింది. అప్పమ్మ మృతితో మిగిలిన కుక్కకాటు బాధితులు తమ ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్నారు. 2023 ఏప్రిల్‌లో జి.సిగడాం మండలం మెట్టవలసలో 18 నెలల చిన్నారిని కుక్క నోటితో కరుచుకొని సమీప తోటల్లోకి తీసుకువెళ్లి తీవ్రంగా గాయపరించింది. తరవాత తల్లిదండ్రులు చిన్నారిని రాజాం ప్రభుత్వ హాస్పిటలకి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఇలా కుక్కలు కరిచి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వాసులు కుక్కను చూస్తే చాలు బెంబేలెత్తి పోతున్నారు

=========================

# నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్‌నటించిన "నేనెవరు?"

టైటిల్ లోగో లాంచ్ చేసిన సినీ ప్రముఖులు!!!!

దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్ ఉందని కితాబు!!!!

ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్, "నువ్వేకావాలి, ప్రేమించు" వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామల ముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సందేశభరిత వినోదాత్మక చిత్రం



"నేనెవరు?" జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు - సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్ శిష్యులు అభిలాష్, సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక - సోనాక్షి జబర్దస్త్ రాజమౌళి.... ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రం షూటింగ్ ముగించుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది!!త్వరలో విడుదల తేది ప్రకటించుకోనున్న ఈ చిత్రం టైటిల్ లోగోను తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు - ప్రముఖ నిర్మాత కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వి.సముద్ర ఆవిష్కరించి చిత్ర యూనిట్ కి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లోని, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో జరిగిన ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొని, ఈ సినిమా తామందరికీ పేరు తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు!ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ - అప్పాజీ, మాటలు: శ్రీనివాస్, పాటలు: ఎస్.ఎస్.వీరు, మ్యూజిక్: చిన్నికృష్ణ, ఎడిటర్: నందమూరి హరి - తారకరామారావు, సినిమాటోగ్రఫీ: నాయుడు ప్రసాద్ కొల్లి, సమర్పణ: సరికొండ మల్లిఖార్జున్, నిర్మాతలు: అండేకర్ జగదీష్ బాబు - సకినాన భూలక్ష్మి, రచన - దర్శకత్వం: చిరంజీవి తన్నీరు!!

# పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

## డా అడ్డాల

కాకినాడ పరిసరాల పరిశుభ్రతతోనే దోమలను నివారించవచ్చని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దోమ కాటుతో మలేరియా, డెంగ్యూ ,ఫైలేరియా, మెదడువాపు, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు త్వరగా వృద్ధి చెందుతాయన్నారు. దీనిని అధిగమించడానికి పరిసరాలలో చెత్త వేయరాదని, మురుగనీరు నిలవలేకుండా చూడాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,డా సాయి కార్తీక్ పి. ధర్మచంద్ర రాజు ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన సిఐఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేటపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ నూతనంగా నిర్మించిన సిఐఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించారు. .ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సిఏఆర్ హెడ్ క్వార్టర్ సందర్శించి మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హౌసింగ్



బోర్డ్ ఏఈ సుధాకర్ మరియు పోలీస్ అధికారులకు సూచించారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్ సువిశాలంగా 10,000 ఎస్ఎఫ్టి తో నిర్మించడం జరిగిందన్నారు, గ్రౌండ్ ఫ్లోర్ లో ఆయుధాల గది, స్టోర్ రూమ్, ఎంటిఓ ఆఫీస్, వర్క్ స్టేషన్, ఆర్ఐ అడ్మిన్ రూమ్స్ కలవు.10,000 ఎస్ఎఫ్టి ఫస్ట్ ఫ్లోర్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీలు ఛాంబర్స్, నాలుగు ఆర్ఐ చాంబర్స్, ఆర్ఎస్ఐ వర్క్ స్టేషన్స్, ఉమెన్ రెస్ట్ రూమ్, అధికారులందరి వర్క్ స్టేషన్ తో విశాలంగా నిర్మించడం జరిగింది దాదాపు నిర్మాణం పూర్తయింది చిన్న చిన్న పనులు ఉంటే త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు.ఈ

# భారీగా తగ్గనున్న మద్యం షాపుల లైసెన్సులు

విజయవాడ, ఆగస్టు 20,

కొత్త బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులు, దరఖాస్తు రుసుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా తగ్గించింది. లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించేందుకు సైతం అవకాశం కల్పించింది. ఈ మార్పులు వల్ల ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటారు. లైసెన్స్ ఫీజు, అప్లికేషన్ ఫీజుల తగ్గింపు వివరాలను ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మంగళవారం ప్రకటించారు. తాజాగా జీవో ప్రకారం ఏపీలో మొత్తం 840 బార్లకు లైసెన్సులు జారీ చేస్తారు. 10 శాతం బార్‌లను గీతకులాలకు కేటాయించడంతో పాటు లైసెన్స్ ఫీజులో వారికి 650 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కడపలో బార్ లైసెన్స్ ఫీజు రూ.1.97 కోట్లు వసూలు చేయగా, అనంతపురంలో రూ.1.79 కోట్లు, తిరుపతిలో రూ.1.72 కోట్లు, ఒంగోలులో రూ.1.40 కోట్లు ఉండేది. ఏపీలో కొత్త బార్ పాలసీ విధానం ద్వారా ప్రస్తుతం ఈ నగరాల్లో ఫీజు రూ.55 లక్షలకు తగ్గించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు పట్టణంలో ఫీజు రూ.71 లక్షల నుండి రూ.35 లక్షలకు తగ్గించారు. ప్రభుత్వం జనాభా ఆధారంగా బార్ లైసెన్స్ ఫీజును ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. 50 వేల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో ఫీజు రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న పట్టణాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల్లో రూ.75 లక్షలుగా నిర్ణయించారు. ఈ రేట్లు రిటైల్ ం4 దుకాణాలతో పోలిస్తే సుమారుగా 26 శాతం నుండి 48% వరకు తక్కువ అని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.దరఖాస్తు రుసుములో సైతం ఏపీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా దరఖాస్తు రుసుము



రూ.5 లక్షలుగా నిర్ణయించారు. గత పాలసీలో, రాష్ట్రంలోని 90 శాతం పట్టణ స్థానిక సంస్థల్లో బార్‌లకు రూ.5 లక్షలకుపైగా అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చేది. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లోని 362 బార్లకు రూ.10 లక్షల చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేది. చీరాల, బాపట్ల, ఒంగోలు, మదనపల్లె వంటి మున్సిపాలిటీల్లోని 399 బార్లకు రూ.7.5 లక్షలుగా రుసుము ఇప్పుడు రూ.5 లక్షలుగా నిర్ణయించినట్లు కమిషనర్ వివరించారు.కొత్త బార్ పాలసీ ప్రకారం, బార్ లైసెన్సులు ఇకపై బహిరంగ లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని కమిషనర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. పూర్తిగా పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ విధానం ద్వారా అన్ని బార్ లైసెన్సులను కేటాయిస్తారు. ప్రతి బార్‌కు కనీసం 4 చెల్లుబాటు అయ్యే దరఖాస్తు ఫారాలు ఉండాలని, తద్వారా పోటీ పెరగడంతో పాటు అడ్డదారుల దరఖాస్తులు తగ్గుతాయని సర్కార్ భావిస్తోంది. తెలంగాణలో బార్‌ల కేటాయింపులో ఒక్కో బార్‌కు 131 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల ఏపీలో రిటైల్ షాప్‌ల కేటాయింపులో ఒక్క మద్యం దుకాణానికి సగటున 26 అప్లికేషన్లు

# బీజేపీ వైపే.. మొగ్గు...

గుంటూరు, ఆగస్టు 20,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్ పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు. తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. రాహుల్ పై విమర్శలు జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా



మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే. 2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.

==============

# అమాత్య... ఆశలేనా

విజయవాడ, ఆగస్టు 29 (

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీలోని పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నారు. మాజీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి దగ్గర నుంచి అనేక మంది తమకు పదవులు దక్కలేదన్న అసహనంతో ఉన్నారు. పార్టీలో కీలకంగా ఉన్న తమకు పదవులు దక్కకపోవడంతో పాటు పార్టీలో పేరు వినిపించని నేతలకే ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తున్నారు. అందులో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఒకరు. సుజనా చౌదరి రాష్ట్ర రాజకీయాలంటే ఆయనకు పొసగదు. ఆయనకు కేంద్ర రాజకీయాలంటేనే ప్రీతి. అందుకే రెండుసార్లు రాజ్యసభకు అడిగి మరీ ఎంపిక చేయించుకున్నారు. ఒకసారి కేంద్ర మంత్రి పదవిని కూడా చేపట్టారు. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సుజనా చౌదరికి ఎంపీ టిక్కెట్ దక్కలేదు. వాస్తవానికి విజయవాడ పార్లమెంటు టిక్కెట్ ఆశించారు. కానీ పొత్తులో భాగంగా ఆయనకు సీటు దక్కలేదు. తన కొలీగ్ సీఎం రమేష్ కు మాత్రం అనకాపల్లి ఎంపీ సీటు దక్కింది. సుజనా చౌదరి అయిష్టంగానే ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయన తనకు బీజేపీ కోటాలో మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా భావించారు. తాను సీనియర్ నేత కావడంతో పాటు అనేక అంశాల్లో టీడీపీతో తనకున్న సంబంధాలు కూడా మంత్రి పదవిని తెచ్చిపెడతాయని ఆయన ఆశించారు. కానీ కేంద్ర నాయకత్వం ఆలోచన వేరే విధంగా ఆచరణలోకి పెట్టడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సత్యకుమార్ యాదవ్ కు మంత్రి పదవి దీంతో ఆయన పార్టీలో పెద్దగా యాక్టివ్ గా లేరు. సామాజికవర్గం కోణంలో తనకు భవిష్యత్ లోనూ, అంటే ఈ ఐదేళ్లలో మంత్రి పదవి చంద్రబాబు నాయుడు కేబినెట్ లో దక్కే అవకాశం లేదని ఆయనకు అర్థమయింది. దీంతో ఆయన తన పశ్చిమ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. సుజనా చౌదరి కేంద్రమంత్రిగా పనిచేసి కేవలం శాసనసభ్యుడిగా మిగిలిపోవడంతో ఆయన అనుచరులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నటప్పటికీ విపక్షాలపై విమర్శల విషయంలో ఆయన పెద్దగా ఆసక్తి చూపకపోవడం కారణమిదేనని అంటున్నారు. చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కమ్మ సామాజికవర్గానికి చెందిన మంత్రులు ఉండటంతో మరొకరికి ఛాన్స్ ఇచ్చేందుకు ఇటు టీడీపీ, అటు బీజేపీ ఆసక్తి చూపదన్న అంచనాలతో ఆయన అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

# శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో... గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

బద్వేలు

శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీకగా మన జిల్లా ప్రసిద్ధి చెందింది.. అన్ని మతాల ప్రజల సహకారంతో..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టివిగ్రహాలనే పూజించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే సౌండ్ సిస్టం ఏర్పాటుచేసుకోవాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్లను, సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. రిస్కీ బోట్స్ ను మేజర్ నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు..బారికేడింగ్, లైటింగ్, శానిటేషన్ చక్కగా ఉండాలని, అగ్నిమాపక యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, నిమజ్జనానికి వెళ్లే దారిలో, సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో యువత పోస్ట్ చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యంగా యువతకు సెన్సిటివ్ సమస్యలపై స్పెషల్ మీటింగ్ లు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.ఇందులో యూత్ కమిటీలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా నిమర్జనం స్థలాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే నిమర్జనం జరిగే లాగా అధికారులు చూడాలన్నారు.డివిజన్ స్థాయిలో కోఆర్డినేట్ మీటింగ్ నిర్వహించాలన్నారు.108, మెడికల్ క్యాంపులను ఏర్పాటు వైద్యాధికారులు ఏర్పాటు చేయాలన్నారు.మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ పంచాయతీలో ప్రాంతాల్లో వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై పూర్తి దృష్టి సారించాలన్నారు.కడప కు సంబంధించి విగ్రహ కమిటీలకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం అనావతిగా వస్తుందన్నారు జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా.. సంబంధిత అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు.

# ట్రూత్ బాంబ్ పేరిట వైసీపీ

## అచ్చెన్నాయుడి లెక్కలు తీస్తున్న ప్రతిపక్షం

శ్రీకాకుళం, ఆగస్టు 20, ఒకప్పుడు రాజకీయ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకునేవారు. ఏవైనా అవినీతి అక్రమాలు బయటపడితే వాటిని సాక్షాలతో వెల్లడించేవారు. ఇప్పుడు సోషల్ మీడియా రోజులు కాబట్టి.. రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ద్వారానే తమ ప్రత్యర్థుల అవినీతి అక్రమాలను బయటపెడుతున్నాయి. ఏపీలో టిడిపి, వైసిపి మధ్య సోషల్ యుద్ధం ఒక స్థాయిలో జరుగుతోంది. ఇటీవల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉదంతాన్ని ట్రూత్ బాంబు రూపంలో బయటపెట్టిన వైసీపీ సోషల్ మీడియా.. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు విషయంలోనూ ఓ సంచలన నిజాలను బయటపెట్టింది.అచ్చె న్నాయుడు కూటమి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారు.. అయితే ఆయన అవినీతి వ్యవహారాలకు పాల్పడుతున్నారని.. ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ జనరల్ మేనేజర్ రాజమ్మోహన్ పై కక్ష కట్టారని వైసీపీ ఆరోపిస్తోంది. వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం చేయాలని మంత్రిపేసి నుంచి రాజమోహన్ కు తీవ్ర స్థాయిలో ఒత్తిడి వచ్చిందని వైసిపి సోషల్ మీడియా విభాగం తన పోస్ట్ లో పేర్కొంది. అవినీతికి సహకరించబోనని రాజమోహన్ చెప్పడంతో ఆయనను నెల్లూరుకు బదిలీ చేయించారని వైసిపి ఆరోపించింది. రాజమోహన్ స్థానంలో జనరల్ మేనేజర్ పోస్టుకు ఏమాత్రం అర్హతలేని జూనియర్ అధికారిని.. పెండింగ్ కేసులు ఉన్న వ్యక్తిని నియమించుకున్నట్టు వైసిపి పేర్కొంది. ఈ నేపథ్యంలో తనకు సెలవు పై వెళ్లడం తప్ప మరో మార్గం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి రాజమోహన్ లేఖ రాసినట్టు వైసిపి పేర్కొంది.ప్రభుత్వ పెద్దల అడ్డగోలు దోపిడీకి సహకరించని అధికారులను బదిలీల పేరుతో వేధిస్తారు అంటూ వైసీపీ ఆరోపించడం మొదలుపెట్టింది. "ఇదేనా మీ మంచి ప్రభుత్వం.. ఇదేనా మీరు చేస్తున్న మంచి?" అంటూ వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రశ్నించింది.. దీనిపై టిడిపి ఎలాంటి కౌంటర్ ఇస్తుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు వైసీపీ బయటపెట్టిన ఈ విషయాలకు టిడిపి అనుకూల నెటిజన్లు గట్టిగా స్పందిస్తున్నారు. "మీ హయాంలో అవినీతి అనేది తారాస్థాయికి చేరింది. మీరు కూడా ఇప్పుడు నీతులు మాట్లాడటం ఏంటని" టిడిపి అనుకూల నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

=======================

# నెల్లూరు లేడి డాన్ అరుణ అరెస్ట్

నెల్లూరు

లేడి డాన్ అరుణను పోలీసులు అరెస్ట్ చేశారు. నెల్లూరు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ కు పెరోల్ మంజూరు చేయించడంలో చక్రం తిప్పిన అరుణ హైదరాబాద్ వెళ్తుండగా మేదరమెట్ల వద్ద అదుపులోకి తీసుకున్నారు. దీంతో తన కారులో గంజాయి పెట్టి తప్పుడు కేసులు పెట్టే ప్రమాదం ఉందంటూ ఆమె సెల్ఫీ వీడియో రిలీజ్ చేసింది.

# గోదావరిలో పెరిగిన వరద అధికారులు అప్రమత్తం

భద్రాచలం గత నాలుగు రోజుల నుండి ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమక్రమంగా పెరుగుతు వస్తుంది..మంగళవారం 37 అడుగుల మేర ప్రవహించిన గోదావరి బుధవారానికి 43 అడుగులకి చేరుకుంది.. మరో 5 అడుగు పెరిగితే రెండవ ప్రమాద హెచ్చరిక జారి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముంధస్తు చర్యల్లో భాగంగా అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేసి తగు సూచనలు చేస్తున్నారు.. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత మైదాన ప్రాంతాలకు తరలించుటకు ప్రణాళికలు సిద్ధం చేసారు..యాట వరద నీటితో ముంపుకి గురయ్యే రామాలయం పరిసర ప్రాంతాల్లోని విస్తా కాంప్లెక్స్ ,నిత్య అన్నదాన సత్రం,వ్యాపార సముయధాయాలలో ఎటువంటీ విపత్తు చోటు చేసుకోకుండా నిలిచిపోయిన నీళ్ల నీ యప్పటికప్పుడు కరకట్ట మీద ఏర్పటు చేసిన స్లూయిజెల ధ్వారా గోదావరి లోకి విడుదల చేస్తున్నారు..ఇప్పటికే స్నానాల ఘట్ నీట మునగడంతో భక్తులెవరు స్నానాలకు వెళ్లకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు యార్పాటు చేసారు..గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు గోదావరి వైపు వెళ్ళకుండా భారికేట్లు ఏర్పాటు చేశారు..అధికారులు గోదావరి ఉద్రుతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని...,ఎటువంటీ నష్టం జరగకుండా అలర్ట్ గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు....

# రేవంత్ కు పెరిగిన పట్టు... వైస్ ప్రెసిడెంట్ అభ్యర్ధి ఎంపికలో కీలకం

హైదరాబాద్, ఆగస్టు 20,

ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనతో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ వ్యక్తి అయిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రంగంలోకి దిగడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. కాంగ్రెస్‌లో తన మాటకు విలువ లేదని ప్రతిపక్షాలు తరచూ విమర్శలు చేసినా.. ఇండియా కూటమి అభ్యర్థిని ప్రతిపాదించి ఆమోదం తెచ్చుకోవడం ద్వారా రేవంత్ తన ప్రభావాన్ని చాటుకున్నాడు.ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ఖరారు చేసింది. ఇది లాంఛనమేనని భావించిన సమయంలో ఇండియా కూటమి నుంచి తెలంగాణ అభ్యర్థి బరిలోకి రావడం పోరును రసవత్తరంగా మార్చింది. మొదట్లో డీఎంకే రాజ్యసభ సభ్యుడు తిరుచ్చి రవిని ఇండియా కూటమి పరిగణనలోకి తీసుకుందనే వార్తలు వచ్చినా, చివరికి రాజకీయ అనుబంధాలు లేని న్యాయవేత్త జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం నిజమైన ట్విస్ట్‌గా మారింది. 2007 నుండి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి, గోవా లోకాయుక్త తొలి చైర్మన్‌గా కూడా సేవలందించారు. ప్రస్తుతం హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ మధ్యవర్తిత్వ కేంద్రం శాశ్వత ట్రస్టీగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారం ఆయన స్వగ్రామం. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్యను అభ్యసించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. ప్రభుత్వ న్యాయవాదిగా, హైకోర్టు న్యాయమూర్తిగా, అనంతరం సుప్రీంకోర్టు జడ్జిగా తన ప్రతిభను చాటుకున్నారు.రాజ్యాంగ సమస్యలపై సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పులు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. నల్లధనం కేసులపై ఆయన తీర్పులు దుమారం రేపాయి. ఛత్తీస్‌ఘడ్‌లో ట్రైబల్స్ తో ఏర్పాటైన సల్వాజుడుం దళాలపై ఆయన ఘాటైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మానవ హక్కుల కోసం తన స్వరాన్ని వినిపిస్తూ, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు.ఉపరాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు తప్పనిసరిగా పోటీగా మారింది. రెండు కూటములు దక్షిణాది అభ్యర్థులను ఎంపిక చేయడం గమనార్హం. బిజెపి అభ్యర్థి రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి మధ్య జరిగే ఈ పోరును కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ "మానవ హక్కుల నేత లబ బిజెపి" అని వ్యాఖ్యానించారు.గెలుపు ఓటమి ఏదైనా, ఇండియా కూటమి కనీసం పోరును లాంఛనమయంగా వదిలిపెట్టే పరిస్థితి లేదని ఈ నిర్ణయంతో స్పష్టమైంది. ఇప్పుడు వైసీపీ ఏ వైపు నిలబడుతుందన్నది కీలకం. బిజెపి వైపు మొగ్గు చూపుతుందా లేక తెలుగు తేజం సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు ఇస్తుందా అనేది రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనుంది.

# ఇస్రో జంబో రాకెట్ ప్రయోగం

నెల్లూరు, ఆగస్టు 20,

ఇస్రో భారీ టార్గెట్‌నే ఎంచుకుంది. ఇప్పటికే ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసిన ఇస్రో శాస్త్ర వేత్తలు.. ఇప్పుడు జంబో రాకెట్ ప్రయోగానికి రెడీ అవుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 40 అంతస్తుల పొడవైన ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.

వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో ఘనత సాధించేందుకు రెడీ అయింది. ఈసారి ఏకంగా 40 అంతస్తుల పొడవైన రాకెట్ ద్వారా 75 టన్నుల ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ఈ విషయం వెల్లడించారు. 35 కిలోల పేలోడ్‌తో మొదలు పెట్టిన భారతీయ అంతరిక్ష ప్రయాణం.. ఇప్పుడు 75,000 కిలోల బరువైన ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లగలిగే ఒక మెగా రాకెట్‌ను తయారు చేసే స్థాయికి ఎదిగిందన్నారు.అంతరిక్ష ప్రయోగాల్లో ఇది ఒక 'గేమ్-ఛేంజర్'గా మారబోతుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న అమెరికా, రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఇలాంటి సూపర్-హెవీ లాంచ్ వెహికిల్స్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ జాబితాలో భారత్ చేరడం ద్వారా.. అంతర్జాతీయ అంతరిక్ష యానంలో మన స్థానం మరింత పదిలం అవుతుంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్‌లో మన దేశ వాటా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్‌కు కక్ష్యలో55 ఉపగ్రహాలు ఉన్నాయి. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు పెరగనుందున్నారు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాలకు ఇస్రో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. చంద్రయాన్-3, మంగళ్‌యాన్ వంటి మిషన్ల విజయాలు మనకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఈ మెగా రాకెట్ కేవలం అంతరిక్ష పరిశోధనలకు మాత్రమే పరిమితం కాదు. దీనికి వ్యూహాత్మక ప్రాముఖ్యత కూడా ఉంది. దీని ద్వారా రక్షణ రంగానికి అవసరమైన భారీ కమ్యూనికేషన్, నిఘా ఉపగ్రహాలను సులభంగా అంతరిక్షంలోకి పంపవచ్చు. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో దేశ రక్షణ సన్నద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుంది. భవిష్యత్తులో దేశ భద్రతకు, ఆర్థిక ప్రగతికి అంతరిక్ష సామర్థ్యం ఒక కీలకమైన అంశంగా మారనుంది. మరోవైపు ఇస్రో ఈ ఏడాది డిసెంబర్‌లో తన గగన్‌యాన్-1 టెస్ట్ మిషన్ ప్రయోగానికి కూడా సిద్ధమవుతోంది. ఇటీవలే యాక్సియమ్-4 మిషన్ ద్వారా తన అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని వచ్చిన శుభాంశు శుక్లా అనుభవం ఈ భారత తొలి మానవసహిత అంతరిక్ష మిషన్?కు కీలకం కానుంది.

# బెంగళూరులో ఆపిల్ భారీ ప్రాజెక్ట్...

బెంగళూరు, ఆగస్టు 20,


ఆపిల్, ప్రపంచంలోని అతిపెద్ద టెక్ దిగ్గజాల్లో ఒకటి, భారతదేశంలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. తాజాగా భారత మార్కెట్‌ను మరింత సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. భారీగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. బెంగళూరులో 2.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కార్యాలయ స్థలాన్ని పదేళ్ల లీజు ఒప్పందంతో సొంతం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ విలేవే రూ.1,000 కోట్లకు పైగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యాలయం తొమ్మిది అంతస్తుల్లో విస్తరించి ఉండి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను కలిగి ఉంది. నెలకు రూ.6 కోట్ల రెంట్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద కార్యాలయ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ లీజు ఒప్పందం ఆపిల్ భారత్‌పై దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తుంది. 2.7 లక్షల చదరపు అడుగుల స్థలం కోసం రూ. 1,000 కోట్ల విలువైన పదేళ్ల ఒప్పందం అనేది ఒక సాధారణ రియల్ ఎస్టేట్ ఒప్పందం కాదు. నెలవారీ రూ. 6 కోట్ల రెంట్, సంవత్సరానికి నిర్దిష్ట శాతం పెరుగుదలతో, ఈ ఒప్పందం ఆర్థిక దృష్ట్యా భారీగా ఉందని చెప్పవచ్చు.ఈ కొత్త కార్యాలయం ఆపిల్ యొక్క ఇంజనీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాలకు స్థలం కల్పిస్తుంది. బెంగళూరు, భారతదేశ టెక్ రాజధానిగా పిలవబడే నగరం, దాని నైపుణ్యం కలిగిన టెక్ ప్రొఫెషనల్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం వల్ల ఆపిల్ ఈ నగరాన్ని ఎంచుకుంది. ఈ కార్యాలయం ఆపిల్ ఉత్పత్తుల అభివృద్ధి, ముఖ్యంగా ఐఫోన్, ఇతర టెక్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది. ఇది స్థానిక ఉద్యోగులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, దీనివల్ల బెంగళూరు, భారతదేశంలోని టెక్ రంగం మరింత బలోపేతమవుతుంది.ఆపిల్ ఇప్పటికే భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా, ఆపిల్ తన ఉత్పాదన, ఎగుమతి సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని తయారీ కేంద్రాల నుంచి ఐఫోన్‌లను ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేయడం ద్వారా, ఆపిల్ భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తోంది. ఈ కార్యాలయం ద్వారా స్థానిక ఉత్పాదన, ఆవిష్కరణలు, ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.ఈ ఒప్పందం బెంగళూరు రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు మాత్రమే కాక, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఒక వరంగా ఉంటుంది. కొత్త కార్యాలయం వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, ముఖ్యంగా టెక్, ఇంజనీరింగ్, ఆర్‌అండ్‌డీ రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతకు. ఇది స్థానిక వ్యాపారాలకు, సర్వీస్ ప్రొవైడర్లకు, సప్లై చైన్‌లకు కూడా పరోక్షంగా లాభం చేకూరుస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి మరింత ఊతం ఇస్తుంది.

# తన ఇంటి పేరునే టైగర్ గా మార్చుకున్న గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర

## -నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తన ఇంటి పేరునే టైగర్ గా మార్చుకున్న గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర ..ఆయన 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా పదిహేడేళ్ల




వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969-1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్ధనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసనసభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు.1999లో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని పొందారు.నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు.అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న పరమపదించా=

# కుండపోత వర్షాలతో ముంబై అతలాకుతలం?. క్లౌడ్ బరస్ట్.. ఎనిమిది మంది మృతి

ముంబాయి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మహారాష్ట్ర అతలాకుతలం అవుతోంది. ముంబయి, పూణే, నాందేడ్ ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నాందేడ్లో క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎనిమిది మృతి చెందారు. భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే 48 గంటల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ఉన్నపళంగా సిటీలో కేబుల్ వైర్లు కట్ చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్

హైదరాబాద్

రామంతాపూర్ ఘటనలో కేబుల్ ఆపరేటర్లని అనవసరంగా బద్నాం చేస్తున్నారని కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్ నేతలు అన్నారు. రామంతపూర్ లో జరిగిన ఘటనకు కేబుల్ ఆపరేటర్లు గా వేము సానుభూతి తెలియజేస్తున్నాం. కేబుల్ కట్ చేయడం వల్ల లక్షల మంది యూజర్స్ కి అంతరాయం జరిగింది. 80% కేబుల్స్ కట్ చేయడం వల్ల లక్షల రూపాయల నష్టం ఉంటుంది. కేబుల్ వైర్లు కట్ చేయడం వల్ల లక్ష మందికి పైగా ఉద్యోగులు నష్టపోతాం. బమ్మల్ని అడిగి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేది. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలనిఅన్నారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహంలో నిద్ర చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆసిఫాబాద్

అది దట్టమైన అడవి. సెన్సిటివ్ జోన్. సెల్ ఫోన్ సిగ్నల్ కూడా ఉండవు. ఎటు చూసినా అడవే. అలాంటి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిద్ర చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని వసతి గృహంలో మంత్రి జూపల్లి కృష్ణారావు నిద్ర చేశారు. అధికారులు వద్దని వారించినా ససేమిరా అన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని, సౌకర్యాల కల్పన కోసం అక్కడే బస చేశారు ఉమ్మడి జిల్లా చరిత్రలో మారుమూల ప్రాంతంలోని విద్యార్థుల వసతిగృహంలో ఓ మంత్రి రాత్రి బస చేయడం ఇదే మొదటిసారి.

# త్వరలో 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తొలగిన కోర్టు స్టే

హైదరాబాద్

:- రాష్ట్రంలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాల పరిధిలోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం నాడు గచ్చిబౌలిలోని తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. వీటిలో 2లక్షల దరఖాస్తులు పరిష్కారం కాగా సుమారు 4లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర హైకోర్టు నిన్ననే ఈ సాదాబైనామాలపై ఉన్నస్టేను తొలగించినందున నిజమైన, అర్హత కలిగిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని , గత ప్రభుత్వ తప్పులను గమనించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రగతి సాధనలో సాగుతున్నామని, ఈమేరకుఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ,దానిలో భాగంగానే ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాల శంకుస్థాపన అని వివరించారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

– సాంకేతిక రంగానికి పునాది వేసిన రాజీవ్ గాంధీ..
– ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన శక్తిగా మార్చడానికి రాజీవ్ కృషి – ప్రజాస్వామ్య దేశానికి పంచాయతీ రాజ్ సంస్థలు అవసరమని గుర్తించి వాటిని తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..
– రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి,

భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి, సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో ప్రమాదాలను అరికట్టాలి

హైదరాబాద్

తెలంగాణా రాష్ట్రంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా అనేక చోట్ల గణేష్ ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమైన భక్తులు ప్రమాదాలకు గుర్తై ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వెంటనే పోలీస్, విద్యుత్ శాఖలు సరైన చర్యలు చేపట్టి భవిష్యత్ లో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. రావినూతల శశిధర్ అన్నారు. . ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి, ప్రమాదాలకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డిమాండ్ చేస్తుందని అన్నారు.

## గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు...

ఖమ్మం,

గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. 2025-26 బడ్జెట్ ఖర్చు చేయుటకు ఆమోదం, నూతన ప్రతిపాదనలు, నేలకొండపల్లిలో నూతన భవన నిర్మాణం, ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు నూతన భవన నిర్మాణం, పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలు వంటి పలు అంశాలపై చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ2025-26 సంవత్సరానికి సంబంధించి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ఖర్చు చేసేందుకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఆమోదం తెలపడం జరిగిందని, నేలకొండపల్లిలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 22 లక్షల 60 వేల రూపాయలు టి.ఎస్.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి. కి చెల్లించుటకు పౌర గ్రంథాలయ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే గ్రంథాలయాల నందు పోటీ పరీక్షల పుస్తకాలు కొనుగోలు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్యూరిఫైయర్ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన జిల్లా కేంద్ర గ్రంథాలయ అదనపు భవన నిర్మాణం పనులకు గత ఆర్థిక సంవత్సరం 50 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం మరో ఒక కోటి 50 లక్షల రూపాయలు ఖర్చులు చెల్లించుటకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు

# రంగంలోకి విద్యుత్ శాఖ

హైదరాబాద్, ఆగస్టు 20,

పండగపూట హైదరాబాద్ మహా నగరంలోని జీహెచ్ఎంసీ పరిధిలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కేవలం 2 రోజుల్లోనే కరెంట్ షాక్‌తో ఏకంగా 8 మంది మృత్యువాత పడ్డారు. మరొకరు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. కృష్ణాష్టమి రోజున అంటే ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం కార్యక్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడంతో రామంతాపూర్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఇక మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ధోని (21), వికాస్ (20) మరణించారు. 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు తీసుకొని వెళు ండగా కరెంట్ వైర్లు తగిలాయి. వాటిని కర్రతో పక్కకు లేపుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్ చరణ్ అనే వ్యక్తి కుప్పకూలి పోయాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారుల్లో చలనం వచ్చినట్లు కనిపిస్తుంది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ల వద్దని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు. ఇలా ఉప్పల్, రామాంతాపూర్, చిలకానగర్‌లలో విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

నిలిచిపోయిన నెట్ సేవలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ కోతల కారణంగా నగరంలోని పెద్ద సంఖ్యలో బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై ఊాంఎ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణారహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ చర్యల వల్ల నిత్యావసర సేవ అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ అంతరాయం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే ఉద్యోగులు, ఆన్‌లైన్ విద్యార్థులు, డిజిటల్ సేవలను ఉపయోగించుకునే సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ తరగతులు, వీడియో కాన్ఫరెన్స్‌లు, సాధారణ డిజిటల్ లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. సమస్యను పరిష్కరించడానికి, సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి ఇంటర్నెట్ సేవల సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయని ఊాంఎ తెలిపింది. తెగిపోయిన కేబుల్‌లను గుర్తించి వాటిని మరమ్మత్తు చేయడానికి సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. అయితే విద్యుత్ శాఖ తరచుగా కేబుళ్లను కత్తిరించడం వల్ల మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మళ్ళీ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఐఎస్పీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పావురం అరెస్ట్

నిజామాబాద్, ఆగస్టు 20,

నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలం భవానిపేట గ్రామంలో ఒక అనుమానాస్పద పావురం కలకలం సృష్టించింది. ఒక మైనర్ బాలుడు ఈ పావురాన్ని కనుగొన్నాడు. పావురం కాలికి ఒక కోడ్ రింగ్, రెక్కలపై కోడ్ లెటర్స్ ఉన్నాయి, ఇవి సాధారణ పావురాలకు భిన్నంగా ఉండటంతో గ్రామస్తులకు అనుమానం కలిగింది. పావురం గూఢచారి కార్యకలాపాలకు సంబంధించినది కావచ్చని అనుమానించిన గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు పావురాన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పావురంపై ఉన్న కోడ్ రింగ్ , లెటర్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పావురం రెక్కలపై కోడ్ లెటర్స్ మరియు కాలికి ఉన్న రింగ్ గూఢచర్యానికి సంబంధించినవి కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి పావురాలను గతంలో కొన్ని దేశాలు గూఢచార సమాచార సేకరణకు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి. పోలీసులు పావురంపై ఉన్న కోడ్ లెటర్స్ ఏ భాషకు సంబంధించినవో, అవి ఏదైనా సందేశాన్ని కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఈ కోడ్ రింగ్ ఒక ట్రాకింగ్ డివైస్ లేదా గుర్తింపు ట్యాగ్ కావచ్చని కూడా భావిస్తున్నారు. పావురం ఎక్కడ నుండి వచ్చింది, దాని ఉద్దేశం ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికి పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే, ఈ పావురం స్థానికంగా ఉన్న ఏదైనా పక్షి సంరక్షణ కేంద్రం లేదా పరిశోధన సంస్థకు సంబంధించినదా అని కూడా ఆరా తీస్తున్నారు. పావురంపై ఉన్న కోడ్‌లను డీకోడ్ చేయడానికి లేదా దాని మూలాన్ని గుర్తించడానికి సైబర్ నిపుణులు లేదా గూఢచర్య నిపుణుల సహాయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో భారతదేశంలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో, ఇలాంటి అనుమానాస్పద పావురాలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2020లో పంజాబ్‌లో ఒక పావురం పాకిస్తాన్ నుండి గూఢచారిగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. కానీ తర్వాత అది సాధారణ పావురమని తేలింది. అయితే ఇది పందేపు పావురం కూడా కావొచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో పావురాల పందేలు చాలా ఫేమస్. వీటిపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. ప్రొఫెషనల్ గా పావురాలను పెంచి పందేల కోసం ట్రైనింగ్ ఇస్తుంటారు. వారు తమ పావురాల గమన్నాన్ని గుర్తించడానికి డివైస్ లు కూడా వాడుతున్నారు. బహుశా ఆ పావురమే బోధనలో చిక్కి ఉంటుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. బోధన్‌లోని భవానిపేటలో కనుగొన్న ఈ పావురం స్థానికంగా గూఢచారి అనుమానాలను రేకెత్తించినప్పటికీ, దీని నిజమైన ఉద్దేశం గురించి ఇంకా స్పష్టత లేదు. పోలీసుల దర్యాప్తు ఈ సంఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసే అవకాశం ఉంది.

## భావితరాలకు అనుభవాల నిధి మన జీవిత మార్గ నిర్దేశకులు వృద్ధులు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

పాశ్చాత్య పోకడలకు అలవాటు పడుతున్న ఈ కాలంలో ప్రతి దానికీ ఒకరోజంటూ నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఆగస్టు21వ తేదీని జాతీయ వృద్ధుల దినోత్సవం గా నిర్ణయించారు. వృద్ధులంటే ఒడలిన శరీరం నెలకు ఒకసారి తీసుకునే పింఛనుదారులు కారు భావితరాలకు అనుభవాల నిధి మన జీవిత మార్గ నిర్దేశకులు వారు...వృద్ధుల దినోత్సవం అంటే వృద్ధుల శ్రేయస్సు, వారి సామాజిక భాగస్వామ్యాన్ని గుర్తించడం వారిని అభినందించడం కోసం జరుపుకునే రోజు ఇది..ఈ రోజున వృద్ధుల నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవాల గురించి, వారి సమస్యల పరిష్కారాల గురించి, అలాగే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం గురించి తెలుసుకోవాలి. జాతీయ వృద్ధుల దినోత్సవం (నేషనల్ సీనియర్ సిటిజన్స్ డే) ప్రతి సంవత్సరం ఆగస్టు 21న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. వృద్ధులకు మద్దతునిస్తూ వృద్ధుల శ్రేయస్సు,సమాజంలో వారి భాగస్వామ్యాన్ని గుర్తించి అభినందించడం కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు1988, ఆగస్టు 19న అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ ప్రకటనపై సంతకం చేశారు, ఆగస్టు 21ని జాతీయ వృద్ధుల దినోత్సవంగా ప్రకటించాడు. దాని ఆధారంగా, వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, వారి సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కూడా ఆగస్టు 21ని జాతీయ వృద్ధుల దినోత్సవంగా ప్రకటించింది. భారతదేశంలో ప్రస్తుతం 15 కోట్లమందికి పైగా వృద్ధులున్నారు. భారతదేశంల, అరవై లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులను వృద్ధులుగా (సీనియర్ సిటిజన్లు) అని పిలుస్తారు. వీరు దశాబ్దాలుగా జీవిస్తున్న జీవితం నుంచి ఎంతో జ్ఞానాన్ని, అనుభవాలతో సమాజానికి ఎంతో దోహదపడతారని, వస్తున్న యువతరంకు వివేకం, తెలివితేటలతో జీవితాన్ని ఎలా గడపాలో, సమాజాన్ని ఉద్ధరించడానికి, సీనియర్ సిటిజన్లు చేసిన కృషిని గౌరవించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశంలో వృద్ధులకు కలిపిస్తున్న ఆర్థిక ప్రయోజనాలలో పోస్ట్ ఆఫీస్, బ్యాంకులలో వేసే సొమ్ముపై సాధారణ పౌరుల కంటే వీరికి ఫిక్స్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, పొదుపు ఖాతాలపై అధిక వడ్డీ రేట్లకు అర్హులు. వీరికి అందిస్తున్న ప్రయోజనాలలో పన్ను మినహాయింపు పరిమితి ఎక్కువగా ఉంటుంది, వారు వైద్య బిల్లులు, ఆరోగ్య భీమా ప్రీమియంలు, కొన్ని పథకాలలో పెట్టుబడి వంటి ఖర్చులకు మినహాయింపులను క్లెయిమ్ చేయవచ్చును. ప్రభుత్వాల నుంచి వచ్చే పెన్షన్ పథకాలైన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్), ప్రధాన మంత్రి వయ వందన యోజన (పీఎంవీవీవై) వంటి అనేక పెన్షన్ పథకాలు సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నాయి. ఇంతేగాక ఆరోగ్య బీమా, రవాణా, భారతదేశం లోని కొన్ని రాష్ట్రాలు సీనియర్ సిటిజన్లకు ఆస్తి పన్ను మినహాయింపులను అందిస్తున్నాయి. వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, ఆదరణ పెంచేందుకు, వారి నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవపాఠాల ఆవశ్యకతపై, వారి సమస్యల పరిష్కారాలపై తీసుకోవాల్సిన పనులపై, కుటుంబ సభ్యుల నుంచి ఎదుర్కొనే వేధింపుల నివారణకు, వారికి ప్రయాణాల్లో రాయితీలపై, ఫించన్లపై, ఉచిత వైద్యంపై ఈ రోజున జరిగే ప్రత్యేక సమావేశాలలో చర్చిస్తారు. వివిధ రంగాలలో ప్రావీణ్యం సంపాదించిన వృద్ధులకు సత్కారాలు, సన్మానాలు చేస్తారు.

# హైదరాబాద్‌పై బారాన్ని తగ్గించేలా ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్, ఆగస్టు 20, (

భారతదేశానికే నమూనాగా, అంతర్జాతీయ నగరాలతో పోటీ పడే స్థాయిలో "ఫ్యూచర్ సిటీ"ని నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నగరం హైదరాబాద్ దక్షిణ భాగంలో 765 చ.కీ.మీ. విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా భవిష్య నగర అభివృద్ధి సంస్థ ను ఏర్పాటు చేసింది, ఇది తెలంగాణ అర్బన్ ఏరియాస్ (డెవలప్‌మెంట్) యాక్ట్ - 1975 ప్రకారం పనిచేస్తుందిప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధికి అవతల ఏర్పడనున్న ఈ జోన్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. ఈ నగరంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నివాస సముదాయాల నుంచి నడిచే దూరంలోనే విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగం, వినోద సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో "ఫ్యూచర్ సిటీ" ప్రాథమిక మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చలు జరగగా, ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తుది ప్రణాళిక త్వరలోనే ప్రకటించనున్నారు. ఫ్యూచర్ సిటీకి ఔటర్ రింగ్ రోడ్ , శ్రీశైలం హైవే, నాగార్జున సాగర్ హైవేలు సరిహద్దులుగా ఉండనున్నాయి. ఇది రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకి సమీపంలో ఉన్న ప్రాంతం. ఇప్పటికే ఉన్న పారిశ్రామిక సంస్థల సమీపంలో విశాల భూమి లభ్యతతో, ఫ్యూచర్ సిటీ తెలంగాణ భవిష్యత్ ఆర్థిక శక్తికి కేంద్రంగా మారనుందని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ నగరంపై పడుతున్న ఒత్తిడిని తగ్గిస్తూ, స్మార్ట్ మౌలిక సదుపాయాలు కలిగిన, వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించే ప్రత్యామ్నాయంగా ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తారు. అభివృద్ధి బాధ్యతను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చేపట్టింది. మాస్టర్ ప్లానింగ్ కోసం అంతర్జాతీయ స్థాయి సంప్రదింపు సంస్థల సహకారం తీసుకుంటున్నారు. ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లో పర్యావరణ అనుకూలతలపై ప్రధాన దృష్టి సారించారు. వర్షపు నీటి నిర్వహణ కోసం పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేస్తారు. ఇవి నీటిని గ్రహించి వరదలను నివారించగలవు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పునర్వినియోగ నీటి వ్యవస్థలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని అమలు చేస్తారు. అధిక సామర్థ్యం గల విద్యుత్ సబ్ స్టేషన్లు, గ్రీన్ కారిడార్‌లు, పాకెట్ పార్కుల నెట్‌వర్క్‌తో నగరం హరిత వాతావరణాన్ని బలోపేతం చేస్తుంది. "వాక్ టు వర్క్" కాన్సెప్ట్‌కు అనుగుణంగా నివాస సముదాయాలను క్లస్టర్ పద్ధతిలో రూపొందిస్తారురిజర్వ్ అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న జల వనరులు, జంతు ప్రదర్శనశాలలు, ఎకో టూరిజం జోన్‌లను సంరక్షిస్తారు. పర్యాటక, వ్యాపార సందర్శనల అభివృద్ధి కోసం హోటళ్లు, రిసార్టులు అభివృద్ధి చేస్తారు. మునిసిపల్ వ్యర్థాల నిర్వహణకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఈ-వేస్ట్ డిస్పోజల్, కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుతో నగర శుభ్రత, ఆరోగ్యం మెరుగవుతుంది.

ఫ్యూచర్ సిటీకి సంబంధించి ముఖ్యమైన జోన్‌లు:

ఈ నగరంలో పలు రంగాలపై ప్రత్యేకమైన జోన్‌లు ఉంటాయి: అవి, కృత్రిమ మేధస్సు, జీవశాస్త్రాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి. ఎలక్ట్రిక్ వాహనాలు, పవర్ స్టోరేజ్. పర్యాటకం, వినోదం, సినిమా నిర్మాణం. ఆరోగ్యం, విజ్ఞాన మౌలిక సదుపాయాలు

ఫ్యూచర్ సిటీ ప్రత్యేకతలు

భారతదేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీ, ఇది విద్యుత్, నీటి పునర్వినియోగం, హరిత వనాల కలయికతో అభివృద్ధి అవుతుంది. 'లివ్, లెర్న్, వర్క్, ప్లే' ఫ్రేమ్‌వర్క్‌తో నగరం రూపుదిద్దుకుంటుంది. నివాస ప్రాంతాలు, ఉద్యోగ కేంద్రాలు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాలు నడిచే దూరంలో అందుబాటులో ఉంటాయి. జాతీయ ప్రదర్శన ప్రాజెక్ట్‌గా దీనిని అభివృద్ధి చేస్తారు. ఇది భారత భవిష్యత్ నగరాల నమూనాగా మారనుంది. క్లస్టర్ ఆధారిత అభివృద్ధికు అనుగుణంగా పారిశ్రామిక, విద్యా, ఆరోగ్య, పర్యాటక జోన్‌లను ట్రాన్సిట్-ఓరియెంటెడ్ కారిడార్‌లు, లాజిస్టిక్స్ హబ్‌లు కలుపుతాయి. డిజిటల్ ఫస్ట్ ప్లానింగ్తో జీఐఎస్, రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు, బిల్డ్ నౌ వంటి వ్యవస్థల ద్వారా పారదర్శక సేవలు అందిస్తారు. గ్లోబల్ ఎలైన్‌మెంట్కు అనుగుణంగా జికా, వరల్డ్ బ్యాంక్, ంఎఏః వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు ఉన్నాయి.

రహదారి అభివృద్ధి ప్లాన్

ఫ్యూచర్ సిటీకి మరింత అనుసంధానాన్ని కల్పించేందుకు కొత్త రహదారి ప్రణాళిక రూపొందించబడింది. మొత్తం పొడవు: 41.5 కి.మీ. కాగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ (నంబర్ 1) ? ఇది ఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాల ఇంటర్‌చేంజ్ (టాటా ఇంటర్‌చేంజ్) నుంచి, రీజనల్ రింగ్ రోడ్ వద్ద ఆమనగల్లు వరకు విస్తరించనుంది. ఫేజ్ 1లో రావిర్యాల నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కి.మీ., ఫేజ్ 2లో భాగంగా మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమనగల్లు వరకు 22.3 కి.మీ. వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు వేస్తారు. ఇది ఫ్యూచర్ సిటీ పరిధిలోని పారిశ్రామిక కారిడార్‌లను కలుపుతుంది.

ఈ రోడ్ ద్వారా ాఉః-19, ఔఉః-765పై ట్రాఫిక్ తగ్గించడంతో పాటు, ఫ్యూచర్ సిటీకి ఆ రోడ్లతో వేగంగా చేరుకోవచ్చు.

# గౌరవాన్ని సేవగా మలిచిన కార్తిక్ సామాజిక ప్రయోగం

వేములవాడ, ఆగస్టు 19 (భారత శక్తి) : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తిక్ ఒక అద్భుతమైన సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అభిమానులు, నాయకులు గౌరవంగా సత్కరించే సమయంలో అందించే శాలువాలు సాధారణంగా అల్మారాలో నిల్వ ఉంటాయి.అయితే ఆది కార్తిక్ వాటికి కొత్త జీవం పోసే వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు.

''From Honour to Humanity' పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో,ఆ శాలువాలను నైపుణ్యం కలిగిన టైలర్లు, డిజైనర్లు సహాయంతో చిన్నారుల కోసం ఆకర్షణీయమైన పండుగ దుస్తులుగా తయారు చేస్తున్నారు.రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా సుమారు 500 నుండి 1000 దుస్తులను పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ దుస్తులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వయంగా చిన్నారులకు అందజేసి, వారి ఆనందంలో భాగస్వాములు కానున్నారు.

“గౌరవాన్ని సేవగా మార్చడం మా లక్ష్యం” అని ఆది కార్తిక్ తెలిపారు. యువతకు సామాజిక బాధ్యత, సేవా తత్వానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని స్థానికులు అభినందిస్తున్నారు.

# పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న ఆర్ఎంపిలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను అందించాలి**

**-ఆర్ఎంపి సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు**



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 20:ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో ఆర్ఎంపీల పాత్ర చాలా ఉందని జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆర్.ఎం.పి గోపి నివాసం వద్ద ఆ సంఘం మండల అధ్యక్షులు యంగల గౌతం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ తెలంగాణలోని ఆర్ఎంపీలకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను మెరుగుపరచాలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 429జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వాళ్లపైన కేసులు బనాయించడం,అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు.సంఘం మండల అధ్యక్షులు యం గౌతం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకి ఇచ్చిన జీవోలు అమలు చేసి ఆర్ఎంపీలకు పరిధి విధించి ఆ పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరైన పరిష్కార మార్గమని తెలిపారు,దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తికి దూరంగా ఉండకుండా ప్రాథమిక చికిత్స అందిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు, సంఘ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జేడి మూర్తి,ఎస్కే ఖాసీం,ఎస్కే పెంటూ సాహెబ్,మండల కార్యదర్శి టీ బాలు,మండల కమిటీ సభ్యులు మర్రి కరణం,సుధాకర్,పలు మండలాల ఆర్ఎంపిల నాయకులు,స్థానిక ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

# ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల జరిమానా

తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 72/2017 కేసులో ఈ ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్ చామల రేంజి పరిధిలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు తిరువన్నామలై జిల్లా కు చెందిన 1.పి. మురుగన్, 2. ఎస్. సురేష్, 3 ఎం. చిన్నపయ్యన్, కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# పురాణాల్లో గణపతి





==================================

గణపతి గురించి అనేక పురాణ గాథలు ఉన్నాయి. స్కంధ, వామన, పద్మ పురాణాలు, శివ రహస్యం, తైతరియోపనిషత్తు గణపతి గజముఖుడు గానే జన్మించినట్టు చెబుతున్నాయి. శివపురాణం, వరాహ పురాణం, వైవర్త పురాణాల్లో గణపతి పుట్టుకకు సంబంధించిన విచిత్రమైన గాథలు మనకు కనబడతాయి. గణపతికి ఎలుకే కాకుండా నెమిలి, సింహం, సర్పం కూడా వాహనాలు అని గణేశపరమైన ముద్గల పురాణం చెబుతోంది. వివిధ యుగాలలో గణపతి ఆవిర్భావ సమయాల్లో వివిధ పేర్లతో పూజలందుకున్నట్లు తెలుస్తోంది. వివిధ పురాణాలలో గణపతి పుట్టుకను గురించిన ప్రస్తావన ను గూర్చి ఇక్కడ తెలుసుకుందాం.

:: గజాననుడు ::

వినాయకునికి గజముఖం ఏర్పడడం వెనుక గాథను బ్రహ్మవైవర్త పురాణం వివరించింది. ఆ పురాణ గాథ ప్రకారం శివపార్వతుల వివాహం తరువాత దేవతలకు ఒక అనుమానం వచ్చింది. శివపార్వతులకు పుత్రుడు కలిగితే తమ ప్రాబల్యం తగ్గిపోతుంది అనిపించింది.

అందుకే వారి ఏకాంతానికి భంగం కలిగించాలనుకున్నారు. అలా శివపార్వతుల శృంగారానికి ఆటంకం కలగడంతో శివవీర్యం క్రిందపడి దాని నుంచి ఒక బాలుడు ఉద్భవించాడు. విచిత్రంగా శివుడు ఆ బాలుడిని చూడగానే అతడి శిరస్సు ముక్కలైపోయింది. అప్పుడు శివుడు ఉత్తర దిశగా తలపెట్టుకొని నిద్రిస్తున్న ఏనుగు తలను తెచ్చి ఆ బాలుని ముండానికి అతికిస్తాడు. ఆ విధంగా ఆ బాలుడు గజాననుడయ్యాడు. అతని భార్య పేరు పుష్టి అని తెలుస్తుంది.

:: మహాగణపతి ::

గణపతి కృతయుగంలో అదితి కస్యపుల పుత్రునిగా అవతరించి, దేవాంతక నరాంతకులనే రాక్షసులను వధించాడు. త్రేతాయుగంలో మయూరేషునిగా జన్మించి బ్రహ్మ కుమార్తెలైన సిద్ధి, బుద్ధి లను వివాహం చేసుకోగా, క్షేముడు, లాభుడు అనే పుత్రులు కలిగారు. ద్వాపర యుగంలో గణపతి సింధూరాసురుడనే రాక్షసుడిని సంహరించాడు. లి”కలౌ చండీ వినాయకౌ”లి అనే సూత్రం ప్రకారం కలికల్మషనాశకుడైన గణపతి ఈయనే. గణపతిని మహాగణపతిగా అర్చిస్తారు. ఆ మహాగణపతి ఆవిర్భావ గాథ బ్రహ్మాండ పురాణంలో కనిపిస్తుంది. లలితా పరాభట్టారికా బండాసురునితో యుద్ధం చేస్తుంది. లలితా దేవికి అవరోధం కల్పించడానికి సర్వవిఘ్న యంత్రాన్ని నిర్మిస్తాడు రాక్షసుడు. అప్పుడామె కామేశ్వరుని వంక చూసి విఘ్ననాశకునిగా మహా గణేశుని కల్పిస్తుంది. ఆయన భండాసుడు నిర్మించిన విఘ్న యంత్రాన్ని భేదిస్తాడు. అలా లలితా పరాభట్టారికా అమ్మవారికి విజయం ప్రాప్తించడంలో మహాగణపతి పాత్ర ముఖ్య మైనదని తెలుస్తుంది.

:: సంకటహర గణేశుడు ::

జీవితంలో సంకటాలను తొలగించి అభివృద్ధిని కలిగించే సంకటహర గణేశ స్తోత్రాలు మనకు ప్రధానంగా రెండు పురాణాల్లో కనిపిస్తాయి. నారద పురాణంలో నారదుడు చేసిన గణేశ స్తోత్రం మొదటిది. రెండోది వరాహ పురాణంలో కనిపిస్తుంది. గజాననుడు గణనాయకునిగా అభిశక్తుడైన భాద్రపద శుద్ధ చవితి నాడు ఇంద్రాది దేవతలు చేసిన స్తోత్రం రెండవది. ఈ పురాణంలో వినాయకుని పుట్టుకను గురించిన గాథ చిత్రమైనది. ఒకప్పుడు భూలోకవాసులైన ఋషులు, మునులు కైలాసానికి వెళ్లి పరమశివుని దర్శించి, తమ తపస్సులకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెప్పి బాధపడ్డారు. వారి మాటలు విన్న శివుడు గణపతిని సృష్టించి, అతనికి సమస్త గణాలపై ఆదిపత్యం ఇచ్చాడు. ప్రథమ పూజను వరంగా ప్రసాదించాడు.

:: ఇతర పురాణాలలో....::

పార్వతీదేవి పిండి బొమ్మకు ప్రాణం పోయడం, శివుడు శిరస్సు ఖండించడం, ఏనుగుతల అతికించడం, గణనాయకునిగా పట్టం కట్టడం వంటి అందరికీ తెలిసిన గాథలు శివపురాణం, స్కాంద పురాణాలలో ప్రముఖంగా కనిపిస్తున్నాయి. బ్రహ్మాండ పురాణంలో లక్ష్మీదేవి చరిత్ర తో పాటు గణపతి ప్రస్తావనా ఉంటుంది. అన్ని పురాణాలు భాద్రపద శుద్ధ చవితిని విశేష తిథిగా పేర్కొంటున్నాయి. ఖగోళంలో ముంజేయి ఆకారంలో కనిపించే హస్తా నక్షత్రం గణపతి తొండంలా కనిపించే కారణం చేత వినాయక నక్షత్రంగా ప్రసిద్ధికెక్కింది. “ లివిగతో నాయకః యస్య సఃలి అని వ్యుత్పత్తి తనపై మరొకరి పెత్తనం లేని స్వతంత్ర దైవం వినాయకుడు. ఆయుష్షు, బుద్ధి, యశస్సు, కవిత్వం, ఐశ్వర్యం, భుక్తి, ముక్తి అన్నీ గణపతిని భక్తి తో ఆరాధిస్తే సమకూరుతాయి.

“సాహిత్య కళా విభూషణ”
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌదూరి నరసింహారావు
సాహిత్య, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# సాంకేతిక విజ్ఞాన విప్లవ యోధుడు రాజీవ్ గాంధీ

**-సుడా నిధులతో నూతన కాంస్య విగ్రహ ఏర్పాటు**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 20(భారత శక్తి):సాంకేతిక విజ్ఞాన విప్లవ యోధుడు, ఆర్థిక సంస్కరణల సృష్టికర్త, 18ఎండ్లకే ఓటు హక్కు కల్పించిన మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరపెల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు కొనియాడారు.

బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని డిసిసి కార్యాలయంతో పాటు, రాజీవ్ చౌక్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ గార్లతో పాటు పలువురు నాయకులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ 1944 ఆగస్ట్ 20న ముంబైలో జన్మించిన రాజీవ్ గాంధీ వారసత్వ లక్షణాలను అందిపుచ్చుకొని, తన తల్లి మరణానంతరం రాజకీయాలలోకి వచ్చి ఈ దేశం కోసం ఏమైనా చేయాలని ఎంతో పరితపించి, 1984లో దేశవ్యాప్తంగా 400కు పైగా లోక్ సభ స్థానాలను గెలుచుకొని ప్రధానమంత్రి పదవి చేపట్టడం జరిగిందని, 73, 74 ఆర్థిక సంస్కరణలతో పాటు గ్రామపంచాయతీలకు నేరుగా నిధుల కేటాయింపు విషయంలో చేసిన కృషి ఎంతో గొప్పదనీ చెప్పారు. సాంకేతిక విప్లవ యోధునిగా అకుంఠిత దీక్షతో పని చేసి, ఈ దేశంలో ఐటీ, టెలికాం రంగాన్ని స్థాపించి ఈ దేశాన్ని ప్రపంచ దేశాలతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన



మహనీయులు, 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి యువతకు, మహిళలకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహా నేతను స్మరించుకుంటూ నేడు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు దేశప్రజల మనస్సులో వారి పేరు నిలిచి ఉంటుందని, వారి ఆశయ.

లక్ష్య సాధన కోసం మేమంతా కలిసి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యం. డి.తాజుద్దీన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, కృపా సాగర్, నిహాల్ అహ్మద్, కంకణాల అనిల్ కుమార్, కుర్ర పోషయ్య, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, జీడీ రమేష్, షబానా మహమ్మద్, జ్యోతి, ముల్కల కవిత, మాదాసు శ్రీనివాస్, కట్ల సతీష్, జొన్నల రమేష్, దిండిగాల మధు, సుంకరి గణపతి, మూల జయపాల్, కుంభాల రాజకుమార్, కర్ర రాజశేఖర్, షహెన్షా, పడిశెట్టి భూమయ్య, కళీం, మహేష్, అహ్మద్ అలీ, అబ్దుల్ రహ్మాన్, మహమ్మద్ ఆమెర్, ఆనంద్,పాల్గొన్నారు.


# గౌరవాన్ని సేవగా మలిచిన కార్తిక్ సామాజిక ప్రయోగం





వేములవాడ, ఆగస్టు 19 (భారత శక్తి) : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తిక్ ఒక అద్భుతమైన సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అభిమానులు, నాయకులు గౌరవంగా సత్కరించే సమయంలో అందించే శాలువాలు సాధారణంగా అల్మారాలో నిల్వ ఉంటాయి.అయితే ఆది కార్తిక్ వాటికి కొత్త జీవం పోసే వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు.

From Honour to Humanity పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో,ఆ శాలువాలను నైపుణ్యం కలిగిన టైలర్లు, డిజైనర్లు సహాయంతో చిన్నారుల కోసం ఆకర్షణీయమైన పండుగ దుస్తులుగా తయారు చేస్తున్నారు.రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా సుమారు 500 నుండి 1000 దుస్తులను పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ దుస్తులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వయంగా చిన్నారులకు అందజేసి, వారి ఆనందంలో భాగస్వాములు కానున్నారు.“గౌరవాన్ని సేవగా మార్చడం మా లక్ష్యం” అని ఆది కార్తిక్ తెలిపారు. యువతకు సామాజిక బాధ్యత, సేవా తత్వానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని స్థానికులు అభినందిస్తున్నారు.


# ఉచిత వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం



వేములవాడ, ఆగస్టు 19 (భారత శక్తి) : వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో ఈనెల 22వ తేదీ శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజేహెచ్ 143 ఆధ్వర్యంలో మేడి కవర్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికారు,వైద్య శిబిర నిర్వహణపై క్లుప్తంగా వివరించారు.దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ విష్ణు పాల్గొన్నారు.

# బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయండి

బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ఉదయం తన పర్యాటనలో భాగంగా కృష్ణలంక, ఇన్నర్ రింగ్ రోడ్డు రామవరప్పాడు బుడమేరు వంతెన, 33 తూములు, గుణదల గేటు, భరతమాత కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుడమేరులో తీస్తున్న పూడికలలో భాగం గా భరతమాత కాలనీలో లాంగ్ ప్రోక్లైమర్ తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి, బుడమేరు కాలువ చిట్టచివరి వరకు ఎటువంటి అడ్డంకులు లేకుండా, నీటి ప్రవాహం ఉండేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం : ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 : ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్అండ్‌హెచ్‌ఓ డా. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 20: బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ది దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి కొరత రాకుండా స్థానికంగా ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారుల కమిటీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వాడే వస్తువుల ధరలను కంట్రోల్లో ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు దేశానికే ఆదర్శం...

జమ్మికుంట,

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్, ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ, 81 వ,జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ, సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ, ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు., టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు.

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

-చోరీ కేసులు ఛేదించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు...

-గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు

-టౌన్ ఏసీపీ రమణమూర్తి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 20:బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల పుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో,**



ఆగస్టు 20: నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు, దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు: తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 20: తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ కామారెడ్డి మొదటి జిల్లా మహాసభ రామారెడ్డి మండల కేంద్రంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో జరపడం జరిగింది. ఈ యొక్క మహాసభకు ముఖ్యఅతిథిగా బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ లు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన వేతన ఒప్పందం తేదీ 30 4వ నెల 2024 తో ముగిసింది.

ఈ కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి పెరిగిన ధరలను తట్టుకొని జీవనం కొనసాగించాలంటే వేతనాలు పెరగాలి తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు అందులో కామారెడ్డి జిల్లాలో సుమారు 60 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారు ఇతర పరిశ్రమల కార్మికుల వేతనాల కంటే అతి తక్కువగా బీడీ కార్మికుల వేతనాలు ఉన్నాయి అన్నారు. ఈ పరిశ్రమలో బీడీలు చుట్టే కార్మికులకు చేతినిండా పనిలేదు రోజు సగం పని మాత్రమే దొరుకుతుంది కొన్ని బీడీ ఫ్యాక్టరీలలో నాలుగు రోజుల నుండి పది రోజుల లోపు గానే పని దినాలు ఇస్తున్నారన్నారు.

అదేవిధంగా బీడీ ప్యాకింగ్ చేసే బీడీ ప్యాకర్లకు ఉత్పత్తి తగ్గడం వల్ల చేతినిండా పని లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. వయసు నుండి ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ 600 నుండి 1000 లోపు గానే వస్తుంది బీడీ రంగంలో పనిచేసే అన్ని కేటగిరీలకు చెందిన కార్మికుల కుటుంబం గడవడం చాలా భారంగా మారిందన్నారు కనీస వేతనాలు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించి జీవో విడుదల చేయాలన్నారు కానీ దశాబ్దాలు గడిచిన జీవోలు విడుదల చేయడం లేదు 2010 సంవత్సరంలో 32 రోజులు బీడీ కార్మికులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 41ని విడుదల చేసి ఏజమాన్యాల ఒత్తిడికి తలకి జీవన్ అమలు చేయకుండా పెండింగ్ పెడుతూ జీవో నెంబర్ 81ని విడుదల చేశారు మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు వ్యవసాయ కూలీలకు మట్టి పని చేస్తున్న కూలీలకు సైతం ప్రతిరోజు 500 రూపాయలకు తక్కువ కాకుండా కూలి ఇస్తున్నారు నైపుణ్యంతో పనిచేసి బీడీలు చుట్టే కార్మికులకు వేయి బీడీలకు 200 రూపాయలు దాట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీడీ కార్మికులు ఆందోళనలు చేసి కార్మిక సంఘాలతో ఒత్తిడి చేసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆరా కొరగా కొంత వేతనాలు అగ్రిమెంట్ ద్వారా పెంచుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం లేదు బీడీ కార్మికులకు కనీస వేతనాలను ధరలను అనుగుణంగా సవరించి జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది బీడీ కార్మికులకు చేతినిండా పని కనీసం రోజుకు 1000 బీడీల చొప్పున నెలకు 26 రోజుల పని దినాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు చెప్పిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా ఆంక్షలు లేకుండా చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి జీవన భృతి నెలకు 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే కార్మిక లోకాన్ని పెద్ద ఎత్తున ఏకం చేసి ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ సత్య జిల్లా నాయకులు ఎస్ కిషోర్ అనీష్ రేణుక నరసవ్వ శశికళ గోపాల్ మురళి బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# నానో యూరియాను వాడి అధిక ఫలితాలను పొందాలని జిల్లాలోని రైతులకు సూచించిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 20: బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలంలోని తాడ్వాయి గ్రామ రైతులకు నానో యూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సమక్షంలో వరి పంటపై డ్రోన్ ద్వారా పిచికారి, అవగాహన కల్పించడం జరిగింది. రైతులు సాధారణంగా యూరియాని వివిధ పంటలకు నేరుగా అధిక మోతాదులో వాడడం వలన రైతుల భూమి యొక్క సారాన్ని కోల్పోవడం మరియు పర్యావరణ కాలుష్యం, చీడపీడలు అధికంగా వస్తుండటం జరుగుతుంది. కాబట్టి ప్రస్తుతం రైతులు వాడుతున్న పాత పద్ధతిని మానుకొని యూరియాకి బదులుగా నానో యూరియాను ద్రవణ రూపంలో వివిధ పంటలకు పిచికారి చేయడం వల్ల శ్రేయస్కరం అని, ఆర్థికంగా తక్కువగా ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు ఈ నానో యూరియాను పిచికారి చేయవచ్చు అని తెలిపారు. రైతు సాధారణంగా ఒక రోజులో 5-7 ఎకరాలు మాత్రమే వెదజల్లడాన్ని అవకాశం ఉంటుంది. కానీ డ్రోన్ పద్ధతిలో నానో యూరియాను పిచికారి చేయడం వలన రోజుకు 50 నుంచి 70 ఎకరాల వరకు పిచికారి చేయడానికి అవకాశం ఉంటుంది. నానో యూరియా 500 మిల్లీలీటర్ బాటిల్ ఎకరాన్ని సరిపోతుంది. ఈ ఒక్క బాటిల్ ఒక 45 యూరియా బస్తా కి సమానం. కావున రైతులు పాత పద్ధతిలో కాకుండా ఈ క్రొత్త విధానం లో నానో యూరియాని వివిధ పంటలలో పిచికారి చేసుకోవడం వలన సమయం, ఆర్థికంగా, చీడపీడల సమస్య తక్కువగా ఉంటుంది. తాడ్వాయి మండలంలోని రైతులు అందరూ కూడా దాదాపు అన్ని ద్రావణాలలో ఈ నానో యూరియాను వాడటంతో అవగాహన వచ్చి ఇది వరకే వాడిన రైతుల నుండి జిల్లా కలెక్టర్ వారి నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతుల అభిప్రాయం ప్రకారం మొక్కజొన్న పై రెండవ దఫాలో ఎక్కువ ఎత్తు పెరగడం వలన సాధారణ చేతి పంపు ద్వారా పిచికారి చేయడాన్ని అనుకూలంగా లేకపోవడం వలన రైతులందరూ ఎక్కువ మొత్తంలో డ్రోన్ ద్వారా నానో యూరియాని పిచికారి చేశామని తెలిపారు. దీనివలన కత్తెర పురుగు ఉధృతిని తక్కువగా ఉందని రైతులు గమనించడం జరిగిందని తెలిపారు. తాడ్వాయి మండలంలో మొక్కజొన్నపై ఇప్పటివరకు 7258 వరకు నానో యూరియాని పిచికారి చేయడం జరిగింది. ఈ మండలాల్లో ఇంత ఎక్కువ మొత్తంలో నానో యూరియాని డ్రోన్ పద్ధతిలో వాడినందుకు రైతులని అభినందించడం జరిగింది ఇఫ్కో నానో యూరియాను వాడుతున్న రైతులకు అందరికీ ఒక బాటిల్ (500 మిల్లీలీటర్లు) కొనుగోలు చేస్తే 10,000/- రూపాయలు ఉచిత ప్రమాద బీమాను ఒక సంవత్సరం కి రైతుకు కవర్ చేయడం జరుగుతుంది. ఒక రైతుకు గరిష్టంగా 20 బాటిల్ ని చేస్తే రెండు లక్షల వరకు ప్రమాద బీమాను అందిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో మిగతా మండల రైతులు కూడా వరి పంటలలో డ్రోన్ పరికరంతో నానో యూరియాని వాడి సత్ఫలితాలు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ జిల్లాలోని అన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియా వాడకంపై , మరి నానో యూరియా వాడితే కలిగే ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , తాడ్వాయి మండలం వ్యవసాయ అధికారి శనిగరం నరసింహులు, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో సాజిద్, ఏఈవోలు, ఇఫ్కో జిల్లా మేనేజర్ డి నరేష్ వారి సిబ్బంది, రైతులు మొదలైనవారు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు విద్యార్థుల ఎంపిక



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 20 (భారత శక్తి): హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. మొత్తం ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతి %-% సహోదర వాతావరణంలో జరుపుకోవాలి:జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20 : రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి,సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్,జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు,ప్రాంతీయ శాంతి కమిటీ సభ్యులు వారికున్న సందేహాలను, అభ్యర్థనలను అధికారులకు తెలియ జేశారు.మండపాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని, డ్యామేజ్ అయిన రోడ్లను మరమ్మత్తు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండపాల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్ని ప్రమాద నిరోధక చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు.శబ్ద కాలుష్యం నియంత్రణ:లి అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్, డీజే ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, కేవలం భక్తి సంగీతానికే అనుమతి ఇవ్వాలని తెలిపారు.మండపాల వద్ద భద్రత:లి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాలంటీర్లను నియమించి పోలీసులతో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమాలు: వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, పోలీసులు మరియు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని చెప్పారు.ఉత్సవాల సందర్భంగా ఎటువంటి మత పరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, సబ్ కలెక్టర్ సంకేత్, ఆర్.డి.ఓ రత్న కల్యాణి, మున్సిపల్ శాఖ అధికారులు, విద్యుత్తు శాఖ అధికారులు,ఎక్సైజ్ శాఖ అధికారులు, మత్స్య శాఖ అధికారులు,ఇతర శాఖ అధికారులు మరియు గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

## మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించిన కలెక్టర్

**ఎగువ మానేరు ప్రాజెక్ట్ లో రెండు టీఎంసీల నీరు.**

**హాజరైన ఎస్పీ మహేష్ బి గితే.**



సిరిసిల్ల గంభీరావుపేట,ఆగస్టు 20(భారత శక్తి) : గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు.ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు.అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని,అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర వాగు పైన ఉన్న చెక్ డ్యామ్ ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు: వాటర్ ఓవర్ ఫ్లో తగ్గేవరకు చెక్ డాం పై నుండి రైతులు అటు ఇటు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలోని భీమేశ్వర వాగు పైన ఉన్న భీమేశ్వర చెక్ డ్యామ్ ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ మధ్య కురిసిన అధిక వర్షాల వలన చెక్ డాం పై నుండి నీరు పారుతుండడం గమనించారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు గ్రామం నుండి పంట పొలాలకు ఈ చెక్ డాంపై నుండి వెళ్లి వస్తారని తెలుసుకొని అధికంగా వర్షాలు కురిసి చెక్ డాం ఓవర్ ఫ్లో అవుతున్నందున చెక్ డ్యాం దాటేటప్పుడు రైతులకు ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున చెక్ డాం పైనుంచి రైతులు వెళ్లకుండా అడ్డంగా ట్రాక్టర్ గాని ఇతర బ్యారికేడ్స్ గాని ఏర్పాటుచేసి నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్



ఈఈ మల్లేష్, జేఈ మధు, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫోటో కాంపిటేషన్ విజేతలకు బహుమతులు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు20:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలను న్యాయనిర్ణేతలు ప్రకటించారు. కేయూ జర్నలిజం విభాగధిపతి సంగాని మల్లేశ్వర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, కేయూ పూర్వ పీఆర్వో వేదాంతం కృష్ణమాచారి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కాంటెస్ట్ కు వచ్చిన ఫొటోలను వడబోసి ఎంపిక చేశారు. ప్రతీ ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించారు. కోడ్ నేమ్ ద్వారా ఫోటోలను ఎంపిక చేసిన తర్వాత పేర్లను ప్రకటించారు.ఉత్తమ వార్త చిత్రం విభాగంలో "జీవనవైవిద్యం" కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రథమ బహుమతి గెలుపొందారు. "ఆపత్కాలం" కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషూక్ కు ద్వితీయ బహుమతి, "ఆసరాసంబురం" ఫోటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతులు గెలుపొందారు.

కన్సోలేషన్ బహుమతులు

1.గోవర్ధనం వేణుగోపాల్,సాక్షి, 2.సంపెట సుధాకర్-ఆంధ్రజ్యోతి.

3.పాలకుర్తి మధు-ఆంధ్రజ్యోతి.

4.వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి.

5.ఆవుల సంపత్-ఈనాడు.

లకు కన్సోలేషన్ బహుమతులు దక్కాయి.

ఇప్పటివరకు వరంగల్ లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ ఫోటో జర్నలిస్టుల కోసం ఆలోచించి వారిని గౌరవించటం సముచితమని బావించి ఈ పని చేసిందని అన్నారు.ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి కింద 10 వేల రూపాయల నగదు బహుమతి, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రము ద్వితీయ బహుమతి కి 5,000/-, తృతీయ బహుమతికి 3,000/- నగదు బహుమతులతో పాటుగా కన్సోలేషన్ బహుమతి కింద ఒక్కొక్కరికి 1000/- చెప్పిన నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రము అందజేయడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, బోల్ల అమర్ లు తెలిపారు.

ఉదయం 10:30 గంటలకు ప్రెస్ క్లబ్ లో " ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "ఫోటో కాంపిటీషన్" విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం నదయ్య, కోశాధికారి బొల్ల అమర్ లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య లు హజరౌతారని గౌరవ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ముఖ్య అథిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందని అన్నారు.

## జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం 1960

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు20:ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ జిల్లాలోని కుక్కల పెంపకం, సంతానోత్పత్తి చేస్తూ అమ్మే వారు, పెంపుడు జంతువుల దుకాణం లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.రాంపూర్, మడికొండ, వడ్డేపల్లి, శ్రీనగర్ కాలనీ, అశోక్ కాలనీ, ప్రకాష్ రెడ్డి పేట, హసన్పర్తి, సుధా నగర్ ప్రాంతాలలో పలు డాగ్ బ్రీడింగ్ సెంటర్స్ లను, లష్కర్ బజార్ పెట్ షాప్ లను సందర్శించి నోటీసులను జారీ చేశారు. డాగ్ ఫార్మ్, పెట్ షాప్ లను ప్రారంభించే ముందు రాష్ట్ర పశుసంరక్షణ బోర్డ్ నుండి నమోదు పొందాలని (స్టేట్ అనిమల్ వెల్ఫేర్ బోర్డు ),జంతువుల ఆరోగ్యాన్ని పరిరక్షించి, నిబంధిత కాల వ్యవధుల్లో వెటర్నరీ పరీక్షలు చేయించాలని, అనారోగ్యమైన జంతువులకు తక్షణమే చికిత్స చేయించాలని, తగినంత స్థలం, నివాస వసతులు కల్పించాలని, శుభ్రమైన, గాలి తీసుకునే విధంగా కెన్నెల్ ఉండాలని, అధిక జనాభా లేని పరిసరాలలో ఏర్పాటు చేయాలని, సరైన ఆహారం,తాగునీరు అందించాలని, జాతికి తగిన ఆహారం, ఎప్పుడూ శుభ్రమైన నీరు ఉండాలని, జంతువుల పుట్టిన తేదీలు, కొనుగోళ్లు, అమ్మకాలు, చికిత్సలు, మార్పులు, మరణాల రికార్డులు పుస్తకంలో రాయాలని, జంతువులను సంరక్షించడంలో అనుభవం ఉన్న అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలని, నమోదు సర్టిఫికెట్ను ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలని, అధికారుల తనిఖీలకు అనుమతించండి, అవసరమైన అన్ని పత్రాలను అందించాలని, కేవలం అనుమతించబడిన జాతులనే అమ్మాలని, 1972 వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ చట్టం కింద రక్షణ పొందిన అడవి జంతువులను అమ్మకానికి ఉంచరాదని, జంతువుల రవాణా సమయంలో మానవీయమైన ప్రవర్తన పాటించాలని సూచించారు.

నమోదు లేకుండా కార్యకలాపాలు నిర్వహించకండి ఎ ఇది చట్టపరంగా నిషిద్ధం అని ప్రతి ఒక్కరికి హెచ్చరించారు.

1. అనారోగ్యంగా ఉన్న జంతువులను అమ్మకండి. వ్యాధిగ్రస్తులు, గాయపడినవి.

2. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 ప్రకారం రక్షణ పొందిన జాతుల వాణిజ్యం చేయకండి.

3. తగిన అనుమతి లేకుండా జంతువులను ప్రదర్శనలు/



షోలు కోసం ఉపయోగించకండి.

4. మానవీయతలేని నివాస స్థలాలను (అధికంగా నిండి ఉన్న, మురికిగా ఉన్న, అసురక్షితమైన స్థలాలు) నివారించండి.

5. ఆరోగ్య సంరక్షణ అవసరాలను నిర్లక్ష్యం చేయకండి ఎ వైద్య నిర్లక్ష్యం వల్ల నమోదు రద్దుకాగలదు.

6. డాగ్ బ్రీడింగ్ %ഡ% మార్కెటింగ్ రూల్స్, 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా పునరుత్పత్తి చేయకండి.

7. సరైన సంరక్షణ చేయలేని కొనుగోలుదారులకు జంతువులను అమ్మకండి.

8. జంతువులను కొట్టడం, ఆకలితో వేధించడం, అవయవాలను కత్తిరించడం లేదా దుర్వినియోగం చేయడం వంటి క్రూరమైన చర్యలు వద్దు అని చెబుతూ వారందరికీ నోటీసులు జారీ చేసి మూడు నెలలలో వీటికి తగిన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు తీసుకుని ఇలాంటి ప్రక్రియలను చేపట్టాలని తెలిపారు.ఈ తనిఖీలు హనుమకొండ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ , హనుమకొండ ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశు వైద్యాధికారి డాక్టర్ ఊర్మిళ, ప్రాథమిక పశు వైద్య కేంద్రం, వడ్డేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ప్రాథమిక పశు వైద్య కేంద్రం మడికొండ పశు వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ రెడ్డి లు పలు డాగ్ రీడింగ్ సెంటర్లను, పెట్ షాప్ లను సందర్శించారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి- ఎమ్మెల్యే పాయం

**-నామమాత్రంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ**

**-భూముల కోల్పోతున్న వారి గోడు పట్టించుకోని అధికారులు**

**-మూడు అంచెల భద్రత మధ్య జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ**

**-నేతల వినతులు స్వీకరించిన జేసీ, పర్యావరణ శాఖ అధికారులు**





మణుగూరు, ఆగస్టు 20 (భారతశక్తి): మణుగూరు ఉపరితల బొగ్గు గని విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పర్యావరణ శాఖ అధికారి బి.రవీందర్ ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాలైన రామానుజవరం, కొండాయిగూడెం, బెస్తగూడెం, శ్రీకృష్ణాపురం, విజయ నగరం, మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, విట్టలరావు నగర్, బాపన కుంట, పికె వన్ సెంటర్ ఏరియాల్లోని మణుగూరు ఓసి విస్తరణకు 813 ఎకరాల భూమి కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఈ భూ నిర్వాసితులకు సింగరేణి సంస్థలో ఉద్యోగాలు, లేదా మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలకు ఉచిత వైద్యం, పిల్లలకు విద్య అందించాలన్నారు. సిఎస్ఆర్ నిధులు అభివృద్ధికి మరికొంత పెంచాలని, అంతేకాకుండా మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాజెక్టులు వస్తేనే నిరుద్యోగ సమస్య తగ్గి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు.

భూ నిర్వాసితుల గోడు వినేనాథుడు కరువాయ్యె.!

మణుగూరు ఉపరితల బొగ్గు గని విస్తరణలో భూములు కోల్పోతున్న రైతుల గోడు వినేనాథుడు కరువయ్యారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసులతో మూడు అంచెల భద్రత నడుమ ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. దింతో అసలు భూ నిర్వాసితులకు మాట్లాడే అవకాశం ఇవ్వక పోవడంతో ఎవరి కోసం, ఎందుకోసం ప్రజాభిప్రాయ సేకరణ పెట్టారని నిర్వాసితులు పెదవివిరిసారు. ఆల్రెడీ అయిపోయిన పెళ్లికి భాజా భజంత్రీలు ఎందుకని కొంతమంది సింగరేణి యూనియన్ నాయకులు ప్రశ్నించారు. ఎపుడో పర్యావరణ అనుమతులు వచ్చాయని, దానికి ఇప్పుడూ ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడమేట్టన్నారు. సమస్య అంతా తహశీల్దార్ కార్యాలయం నుండి అనుమతులు రావాలని యూనియన్ నాయకులు ఆక్షేపించారు. రైతులకు న్యాయం జరగాలంటే రెవెన్యూ అధికారులు చేతుల్లో ఉందని గిరిజన, ప్రజా సంఘాల నేతలు, యూనియన్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, రెవెన్యూ, మండల అభివృద్ధి, పోలీస్ శాఖ, సింగరేణి కార్మిక యూనియన్ నాయకులు, భూ నిర్వాసితులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది పరివాహక లోతట్టు వరద ముంపునకు గురి అయ్యే గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భద్రాద్రి కొత్తగూడెంఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 43 అడుగులకు చేరుకున్నందున మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ఎగవ కురుస్తున్న వర్షాలకు గోదావరి క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నందున, గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐ టి డి పి ఓ రాహుల్ అన్నారు.అత్యవసరమైతేతప్ప బయటికి రావద్దని సూచించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లు తున్నాయని అన్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పొంగుతున్న వాగులు, చెక్ డ్యాముల వద్దకు వెళ్లకుండా చూడాలని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు వరద ముంపునకు గురి అయితే వెంటనే అధికారుల సూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అదిరిపోయే ఆరంభం.. గిన్నిస్ బుక్‌లోకెక్కిన ఆంధ్రప్రదేశ్

* రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం రోజే ఏపీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు
* కేవలం 24 గంటల్లో 1,67,321 స్టార్టప్‌ల రిజిస్ట్రేషన్‌తో సరికొత్త చరిత్ర
* సీఎం చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ చేతుల మీదుగా హబ్ ప్రారంభం
* అమరావతితో పాటు మరో నాలుగు నగరాల్లో ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటు
* ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమన్న సీఎం
* ఆవిష్కరణల కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం

**ఆంధ్రప్రదేశ్, ఆగష్టు 20 (భారత శక్తి):** ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) ప్రారంభోత్సవం రోజే అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 1,67,321 ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌లు రిజిస్టర్ కావడం ద్వారా ఈ అసాధారణ ఘనత సాధ్యమైంది. ఈ రికార్డును గుర్తిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారిక ధృవపత్రాన్ని అందజేశారు. ఈ అద్భుతమైన ఆరంభం, రాష్ట్రంలో స్టార్టప్‌ల పట్ల యువతలో ఉన్న ఆసక్తికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. బుధవారం నాడు మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. "రతన్ టాటా గారి నిరాడంబరత, దేశానికి ఆయన చేసిన సేవ అందరికీ ఆదర్శం. ఆయన ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశంతో, 'గివ్ బ్యాక్ టు ది సొసైటీ' అనే ఆయన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఇన్నోవేషన్ హబ్‌కు శ్రీకారం చుట్టాం" అని చంద్రబాబు వివరించారు. ఈ హబ్ ద్వారా యువతలోని వినూత్న ఆలోచనలను గుర్తించి, వాటిని విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

* **రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ.. ఇంటికో పారిశ్రామికవేత్తే లక్ష్యం**

ఈ ఇన్నోవేషన్ కేంద్రాలను కేవలం అమరావతికే పరిమితం చేయకుండా 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు సీఎం తెలిపారు. అమరావతి ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో అనుబంధ కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్య సాధనలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. సరైన ప్రభుత్వ విధానాలతో సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమవుతుందని, గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించిన తరహాలోనే ఇప్పుడు స్టార్టప్‌లకు ఊతమిస్తున్నామని అన్నారు.

* **టెక్నాలజీతో అభివృద్ధి.. అమరావతిలో క్వాంటం వ్యాలీ**

టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న వాదనను తాను నమ్మనని, టెక్నాలజీ కొత్త అవకాశాలను సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ వంటి అనేక రంగాల్లో ఆవిష్కరణలకు అపారమైన అవకాశాలున్నాయని యువతకు సూచించారు. "అమరావతి నగరాన్ని క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తేబోతున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రాన్ని సిద్ధం చేస్తున్నాం" అని తెలిపారు. ఒకవైపు సంపద సృష్టిస్తూ, మరోవైపు 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై పోరాటం) ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని, 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ'గా ఏపీని మారుస్తామని పునరుద్ఘాటించారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో అతి తక్కువ సమయంలోనే ఇన్నోవేషన్ హబ్‌కు రూపమిచ్చారని ప్రశంసించారు. స్టార్టప్‌లకు ఇదొక అద్భుతమైన అవకాశమని, ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు అనేక రంగాల్లో వినూత్న పరిష్కారాలు కనుగొనేందుకు ఈ కేంద్రం వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టార్టప్ కంపెనీల స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించి, వారి ఉత్పత్తులను పరిశీలించారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తామంటే.. స్పష్టం చేసిన కేటీఆర్

**హైదరాబాద్, ఆగష్టు 20 (భారత శక్తి):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము ఎవరికి మద్దతు ఇస్తామో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9 లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తారో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

## కాళేశ్వరం వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి... నీట మునిగిన జ్ఞానదీపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం వారం రోజులుగా జలదిగ్బంధంలో ఉంది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. సింగూరు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో పాటు నక్క వాగు ప్రవాహంతో వనదుర్గ ఆనకట్టకు భారీగా వరద పోటెత్తుతోంది. వనదుర్గ ఆనకట్ట మీదుగా 50,985 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట, గర్భగుడికి ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.



## నల భీమా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బీ నగర్, ఆగష్టు 20 (భారత శక్తి):** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట చౌరస్తా పాత కోర్టు భవనం ఎదురుగా వోగి విల్లా కాంట్రాక్టర్స్ ఇన్ఫ్రా సొల్యూషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నల భీమా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆరంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెస్టారెంట్ యజమాన్యం నీళ్ల లింగస్వామి గౌడ్, ఈమని విజయ భాస్కర్ రెడ్డి, ఎన్. ప్రశాంత్ రెడ్డి, దగ్గుమాటి కృష్ణ చైతన్య రెడ్డి, వడ్డీపాటి వెంకటేష్, మోదుగుల సాయి కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.

## మిథిలా నగర్ ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మీర్పేట్, మహేశ్వరం. ఆగస్టు 20. భారత శక్తి : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలా నగర్ ప్రాంతంలో ఏర్పడిన ముంపు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి అవసరమైన



అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గారితో కలిసి పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!

**హైదరాబాద్, ఆగష్టు 20 (భారత శక్తి):** హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిల పాత్ర ఎంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 1994 నుండి 2014 వరకు హైదరాబాద్ నగరాన్ని ఆనాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైటెక్ సిటీని నిర్మిస్తున్న సమయంలో చాలామంది అవహేళన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడుతోందని తెలిపారు. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం చాలా అవసరమని అన్నారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ చొరవతోనే ఐటీ రంగంలో చాలామంది రాణిస్తున్నారని వ్యాఖ్యానించారు. అమెరికాలో మన ఐటీ నిపుణులు పనిచేయడం ఆపేస్తే ఆ దేశం స్తంభించిపోతుందని అన్నారు. మన ప్రాంతం విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని నాటి ముఖ్యమంత్రులు పలు విద్యాసంస్థలను నిర్మించారని తెలిపారు. ఇప్పుడు మనం హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడుతుంటే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారిని ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మూసీ నది ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని ఆయన అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మూసీ నది ప్రక్షాళనతో పాత నగరానికి పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. నగర అభివృద్ధికి అడ్డుపడేవారు ఎవరైనా మనకు శత్రువులేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రతను ఇచ్చామని తెలిపారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

**ఢిల్లీ, ఆగష్టు 20 (భారత శక్తి):** లోక్‌సభ బుధవారం తీవ్ర గందరగోళం మధ్య ప్రారంభమైంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుపై రగడ చెలరేగింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టగానే ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసనలకు దిగారు. వారి ఆందోళనలతో సభా కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

**ప్రతిపక్షాల తీరుపై మంత్రి రిజిజు ఆగ్రహం**

సభలో ప్రతిపక్షాల తీరుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుల ప్రవర్తనను చూసి పాఠశాల పిల్లలు కూడా ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. "అంతరిక్ష రంగంలో మనం సాధించిన విజయాలపై చర్చించేందుకు కూడా వారు అనుమతించడం లేదు. ప్రజలంతా గమనిస్తున్నారు" అంటూ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

**బిల్లులోని ముఖ్యాంశాలు ఏమిటంటే..?**

ఈస్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమింగ్‌తో సహా మొత్తం ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చి నియంత్రించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీని కోసం జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా రాష్ట్రాల సరిహద్దులు దాటి లేదా విదేశాల నుంచి నిర్వహించే డబ్బుతో కూడిన ఆన్‌లైన్ గేమ్‌లను పూర్తిగా నిషేధించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల యువత వ్యసనాలకు బానిస కావడం, మోసాలు, వ్యక్తిగత డేటా ఉల్లంఘనలు వంటి సమస్యలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక వ్యవస్థ, జాతీయ సార్వభౌమత్వ పరిరక్షణ కూడా ఈ బిల్లు ఉద్దేశాలలో ఒకటి.

## తెలంగాణలో ముగుస్తున్న వైన్ షాపుల లైసెన్సులు.. ప్రభుత్వం కీలక నిర్ణయం

* తెలంగాణలో మద్యం దుకాణాలపై ప్రభుత్వ కీలక నిర్ణయం
* నవంబర్ 30తో ముగియనున్న ప్రస్తుత లైసెన్సుల గడువు
* జనాభా ప్రాతిపదికన కొత్త లైసెన్స్ ఫీజుల ఖరారు
* రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు వర్తింపు
* గరిష్ఠంగా రూ. 1.10 కోట్లు, కనిష్ఠంగా రూ. 50 లక్షలుగా ఫీజు

**హైదరాబాద్, ఆగష్టు 20 (భారత శక్తి):** తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వైన్ షాపులకు జనాభాను ప్రామాణికంగా తీసుకుని కొత్త లైసెన్స్ ఫీజులను ఖరారు చేసింది. ప్రస్తుత లైసెన్సుల గడువు ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దరఖాస్తుల ఫీజును రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025 డిసెంబర్ నుంచి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కోసం లైసెన్సులు జారీ చేయనున్నట్లు పేర్కొంది. మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు కూడా కల్పించింది. గౌడ్ లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు వర్తించే ఈ కొత్త విధానం ప్రకారం, జనాభాను బట్టి ఫీజులను పలు స్లాబులుగా విభజించారు.

* **అబ్కారీ శాఖ నిర్ణయించిన వివరాల ప్రకారం**

* 5 వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజును రూ. 50 లక్షలుగా నిర్ణయించారు.
* 5 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే రూ. 55 లక్షలు చెల్లించాలి.
* 50 వేల నుంచి లక్ష జనాభా ఉన్న చోట ఫీజు రూ. 60 లక్షలుగా ఉంది.
* లక్ష నుంచి 5 లక్షల జనాభా వరకు రూ. 65 లక్షలు ఖరారు చేశారు.
* 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 85 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.
* 20 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో అత్యధికంగా రూ. 1 కోటి 10 లక్షల లైసెన్స్ ఫీజును నిర్ణయించారు.

ప్రస్తుత లైసెన్సుల గడువు ముగియనుండటంతో, రాబోయే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కోసం అబ్కారీ శాఖ ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించింది.

## ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు: హరీశ్ రావు

**హైదరాబాద్, ఆగష్టు 20 (భారత శక్తి):** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా, ఈ అంశం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. యూరియా కోసం రైతులు అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితి రావడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే అన్నదాతలకు ఈ కష్టాలు తప్పడం లేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దర్జాగా బతికిన రైతు.. నేడు కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం ఇలాంటి అవస్థలు పడటం అత్యంత బాధాకరమని హరీశ్ అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు అనే వాస్తవాన్ని ఈ పాలకులు ఎప్పుడు గుర్తిస్తారని ఆయన ఆయన ప్రశ్నించారు. రైతుల యూరియా కష్టాలను ఇంకెప్పుడు తీరుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతులందరికీ సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..




- సర్కారు ఆసుపత్రికి వెళ్లాలంటేనే వణుకు..
- వసతుల లేమి..డాక్టర్ల నిర్లక్ష్యం..
- చేతికి దెబ్బ తగిలితే కన్నుకు ఆపరేషన్ చేసే పరిస్థితులు..
- క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నా వైద్యం సున్నా..
- లక్షల్లో వేతనాలు తీసుకుంటూ.. ప్రైవేట్ క్లినిక్ ల నిర్వహణ..
- తమ వారి మెడికల్ షాపులకు రిఫర్ చేస్తున్న దైన్యం..
- సొంత డయోగ్నాస్టిక్ సెంటర్లు నడుపుతున్న గవర్నమెంట్ వైద్యులు..
- అవసరం లేకపోయినా టెస్టుల పేరుతో దోపిడీ..
- కొంతమంది నిజాయితీగా ఉన్నా ఎందుకూ పనికిరాని పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు..
- పట్టించుకోని ప్రభుత్వాలు.. కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న వైనం..
- ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి.. అక్రమార్జనలో మునిగితేలుతున్న దుర్మార్గం..
- సామాన్య, పేద ప్రజల తరపున

**పోరాటం సాగిస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..**

హైదరాబాద్, 20 ఆగస్టు (భారత శక్తి) : ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర అత్యంత కీలకం. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందించే వేదికలుగా ఇవి నిలుస్తాయి. అయితే వాస్తవానికి, నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల స్థితి ఆందోళన కలిగిస్తోంది.

**సిబ్బంది కొరత ప్రధాన సమస్య :**

రాష్ట్రంలోని అనేక ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్లు తగినంతగా లేరు. ఒకే డాక్టర్ వందలాది మంది రోగులను పరీక్షించాల్సి వస్తోంది. నర్సులు కూడా ఒకే సమయంలో అనేక విభాగాల్లో విధులు నిర్వర్తించాల్సి రావడంతో సేవా నాణ్యత తగ్గిపోతోంది.

**మౌలిక వసతుల లోపం :**

ఆసుపత్రుల భవనాలు పాడైపోవడం, మంచాలు సరిపడకపోవడం, శుభ్రత లేకపోవడం వంటి సమస్యలు రోగులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. చాలా చోట్ల టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం కూడా దయనీయంగా ఉంది.

**ఔషధాల సరఫరా లోపం :**

ప్రభుత్వం ఉచితంగా మందులు ఇవ్వాలని నిర్ణయించినా, చాలా సార్లు స్టాక్ పూర్తిగా ఖాళీ అయిపోతుంది. రోగులు బయట ఫార్మసీల నుంచి మందులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది పేదలపై అదనపు భారంగా మారింది.

**ఆధునిక పరికరాల కొరత :**

స్కానింగ్, ఎక్స్‌రే, ఆపరేషన్ థియేటర్ పరికరాలు పనిచేయకపోవడం లేదా సరిపడకపోవడం సాధారణంగా మారిపోయింది. ఫలితంగా అత్యవసర సేవలు అందించడంలో ఆలస్యం అవుతోంది. కొన్నిసార్లు ప్రాణనష్టానికీ దారితీస్తోంది.

**అధిక రద్దీతో తలపట్టుకుంటున్న వైద్యులు :**

ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చు భరించలేని వేలాది మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకే వస్తున్నారు. దీని వల్ల విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. ఒక్కో రోగికి సరైన సమయం కేటాయించలేక, పరీక్షలు కూడా త్వరగా ముగించేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజల కోసం ఒకే ఆధారం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సిబ్బంది, మౌలిక సదుపాయాలు, ఔషధాలు లేకపోవడం వలన ప్రజల నమ్మకం తగ్గిపోతోంది. వైద్య రంగాన్ని బలోపేతం చేయాలంటే ప్రభుత్వమే ముందుకు వచ్చి సిబ్బంది నియామకాలు, కొత్త పరికరాల కొనుగోలు, శుభ్రతపై దృష్టి పెట్టాలి. లేనిపక్షంలో "ప్రజల కోసం" అన్న నినాదం కేవలం నినాదంగానే మిగిలిపోతుంది.

ప్రజలు అప్పులు చేసి మరీ ప్రైవేట్ వైద్యం కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం లేకుండా.. ఆరోగ్య శ్రీ లాంటి పథకాలపై కోట్లు కుమ్మరించే బదులు.. ఆ పైకాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణకోసం ఖర్చుపెట్టగలిగితే పేదలు, సామాన్యజీవుల ఆరోగ్యాన్ని కాపాడగలుగుతాం.. ఈ విషయాలపై దృష్టిసారించాలని కోరుతోంది "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..










## వరద నీరు నిలిచిన శ్రీరాంనగర్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్..

*** కారణాలు సమీక్షించిన రంగనాథ్..**

హైదరాబాద్, ఆగస్టు 20 (భారత శక్తి): ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు నిలిచిన బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. వర్షపు నీటితో పాటు మురుగు నీరు ముంచెత్తడానికి గల కారణాలను తెలుసుకున్నారు.హుస్సేన్‌సాగర్ ఔట్‌లెట్ నాలాను కలుపుతూ 30 ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైను బ్లాక్ అవ్వడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. ఇక్కడి ఖాళీ ప్లాట్‌లో బోరు వేసినప్పుడు పైపులైను దెబ్బతినిందని చెప్పారు.వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, దెబ్బతిన్న పైపులైనుకు



మరమ్మతులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఈ లోగా మోటార్లు పెట్టి నీటిని మొత్తం ఖాళీ చేయాలని సూచించారు. సమస్యను తెలుసుకుని వెంటనే ఇక్కడకు వచ్చి పరిశీలించిన కమిషనర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన డిసిపి

ఎల్ బీ నగర్, ఆగష్టు 20 (భారత శక్తి): త్వరలో జరగబోయే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్ మంగళవారం సరూర్ నగర్ చెరువు కట్టపై పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి, వైద్యశాఖ ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సిబ్బందికి సూచించారు.డీసీపీ వెంట అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసిపి కృష్ణయ్య, సిఐ సైదిరెడ్డి, ఎస్సైలు గంగాధర్ రెడ్డి, మారయ్య, మహేందర్, లక్ష్మణ్, కిషన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంట సుందరంగా మారాలి

*** త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్, ఆగస్టు 20 (భారత శక్తి):** దసరా పండగ దగ్గరపడుతోంది. బతుకమ్మ ఉత్సవాలకు సమయం ఆసన్నమౌతోంది. అంతకు ముందే బతుకమ్మ కుంట సర్వాంగ సుందరంగా సిద్ధం కావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బతుకమ్మ కుంట చెరువు నిర్మాణం పూర్తయ్యిందని ఆ పరిసరాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాల్సినవసరం ఉందన్నారు. బతుకమ్మ కుంట చెరువు అభివృద్ధి పనులను ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా అనుకున్నట్టు చెరువు చుట్టూ పాత్‌వే నీడనిచ్చే చెట్ల పెంపకం.. ప్రజలు సేదదీరేలా కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. చెరువు ఇన్‌లెట్ ఔట్‌లెట్‌లు సరిగ్గా ఉండేలా చూడాలని సూచించారు. ఇటీవల వర్షాలు పడినప్పుడు వరద నీరు అక్కడ ఉన్న కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా నేరుగా బతుకమ్మ కుంటలోకి చేరడాన్ని ప్రత్యక్షంగా చూశామని, చెరువు నిండిన తర్వాత కిందకు వెళ్లేందుకు కూడా ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.



**బతుకమ్మకుంట ఓ నమూనా కావాలి..**

వరద నివారణతో పాటు.. భూగర్భ జలాలు పెంపొందించడం.. పర్యావరణ పరిరక్షణకు బతుకమ్మ కుంట ఒక నమూనా కావాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఇటీవల కేంద్ర బృందాలు వచ్చి చెరువును సందర్శించిన సందర్భంగా జాతీయ స్థాయిలో ఇది ఒక నమూనా అంటూ కితాబివ్వడాన్ని ప్రస్తావిస్తూ,అందరి అంచనాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దాలని, అక్కడ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులకు సూచించారు.బతుకమ్మను ప్రతిబింభించేలా చెరువు మధ్యలో ఏర్పాటు చేయాలన్నారు. చెరువు చుట్టూ అందమైన మొక్కలతో పాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూడాలి.పెద్దలు వచ్చి సేదదీరే విధంగా గుమ్మటాలు నిర్మించాలని.. అలాగే హైజెనిక్‌గా రెస్టు రూంలుండేలా చూడాలన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. చెరువును కాపాలా కాసే సెక్యూరిటీ అక్కడ ఉండేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..

*** ఎల్బీనగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.**

ఎల్ బీ నగర్, ఆగష్టు 20 (భారత శక్తి): బుధవారం మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో గడ్డిఅన్నారం ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీ ప్రచార కమిటి చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నివాళులు అర్పించారు.ఆధునిక భారత భవిష్యత్తు కోసం అపార దూరదృష్టితో సంస్కరణలు చేపట్టి, దేశాన్ని ప్రపంచానికి పోటీ పడే స్థాయికి చేర్చిన విజనరీ లీడర్ రాజీవ్ గాంధీ



అని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. యువత రాజకీయాల్లోకి రావడానికి, దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో భాగస్వాములుగా మారేందుకు ఆయన తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.దేశం కోసం, ప్రజల కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కుంట్ల నర్సింహా యాదవ్, బుద్ధ సత్యనారాయణ, లింగాల కిషోర్, మంజుల రెడ్డి, వేణు, మతిన్ షరీఫ్, శశిధర్ రెడ్డి, బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, గణేష్ నాయక్, రమేష్ నాయక్, బొర్రా అరుణ్, చందు, అశోక్ రెడ్డి, మహేందర్, షాకేర్, ఏండీ. షరీఫ్, జేజీ గౌడ్, సుజాత రెడ్డి, స్వర్ణ మాధవి, విద్య రెడ్డి, కవిత, సంగీత, భాను, శ్రీధర్ గౌడ్, ఇరిగి రమేష్, సాయిరాం, నడికంటి శ్రీధర్ గౌడ్, ఎండీ మాక్సుబ్, అజయ్, యుగేందర్, సంపత్, అస్లాం, వాజిత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.